www.vaarthavedhikasurya.com

RNI: TGTEL/25/A0305

# వార్త వేదిక సూర్య

తెలుగు దినపత్రిక

VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

SCAN ME

తెలంగాణ | పేజీలు: 08 | వెల: 5 | సంపుటి:01 | సంచిక: 6 | మంగళవారం | 10, జూన్ 2025 | ॥ ఎడిటర్ : పోలోజు శ్రీనివాసచారి ॥

# కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు!

- శాఖల పునర్వ్యవస్థీకరణ కూడా చేపట్టే అవకాశం
- అసమ్మతి రాగాన్ని అధిష్టానం ముందుంచే యత్నం
- అధిష్టానం పెద్దల అనుమతి కోసం ఢిల్లీకి సిఎం

**హైదరాబాద్,జూన్9(వార్త వేదిక సూర్య):** మంత్రివర్గ విస్తరణ చేసినా వారికి శాఖల కేటాయింపు కోసం మరోమారు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీ పెద్దలను కలువనున్నారు. సొంతంగా శాఖల కేటాయింపు చేసుకునే స్వేచ్ఛ కాంగ్రెస్‌లో ముఖ్య మంత్రులకు లేదు. అందుకే రాహుల్ బృందాన్ని కలిసి చర్చించాల్సి ఉంది. ఈ క్రమంలో కొత్తగా కేబినెట్‌లోకి తీసుకున్న మంత్రుల శాఖల కేటాయింపుపై ఆయన అధిష్టానంతో చర్చించనున్నట్లు సమాచారం. ఇందుకోసం సిఎం ఢిల్లీ పర్యటన అనివార్యం అయ్యింది. అలాగే పార్టీ కార్యవర్గ విస్తరణపై చర్చించనున్నట్లు తెలియవచ్చింది. స్థానిక సంస్థల ఎన్నికల ముందు ఎస్సీ వర్గీకరణ, బీసీ కులగణనపై భారీ బహిరంగ సభలు పెట్టాలని కాంగ్రెస్ నిర్ణయించింది. దీనికి సంబంధించి సభల తేదీలను ఫైనల్ చేసే అవకాశం ఉన్నట్లు సమాచారం. దీనికితోడు మంత్రివర్గంలో చోటు కోసం యత్నించి విఫలం అయిన వారి నిరసనలపైనా చర్చించనున్నట్లు సమాచారం. రాష్ట్ర మంత్రివర్గంలో కొత్తగా చోటు దక్కించుకున్న ముగ్గురికి నేడో, రేపో శాఖలు కేటాయించే అవకాశం ఉందని ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. ఆదివారం పొద్దు పోయాక కొత్త మంత్రులకు శాఖలు కేటాయిస్తారనే ప్రచారం సాగింది. సామాజిక మాధ్యమాల్లో వారికి ఏయే శాఖలు కేటాయిస్తారో కూడా ప్రచారం జరిగింది. అయితే ప్రభుత్వం మాత్రం ఆయా మంత్రులకు శాఖల కేటాయింపుపై సోమవారం లేదా మంగళవారం ప్రకటించే అవకాశం ఉన్నట్లు తెలిసింది. ప్రస్తుతం ఎవరికీ కేటాయించని శాఖలనే కొత్తవారికి ఇచ్చే చాన్స్ ఉందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. కాగా ఎవరికీ కేటాయించని శాఖలు చాలా ఉన్నాయి. అవన్నీ కూడా సీఎం వద్దే ఉన్నాయి. వాటిలో విద్య, పురపాలక, హోం, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వెల్ఫేర్, కమర్షియల్ ట్యాక్స్, పశుసంవర్ధకశాఖ, న్యాయ, కార్మిక, మైన్స్ అండ్ జియాలజీ, క్రీడలు యువజన శాఖతో పాటు మరికొన్ని శాఖలు సీఎం వద్దనే ఉన్నాయి. కాగా గడ్డం వివేక్‌కు కార్మిక, మైనింగ్, క్రీడల శాఖ, అడ్లూరి లక్ష్మణ్ కుమార్‌కు ఎస్సీ, ఎస్టీ సంక్షేమం, వాకిటి శ్రీహరికి పశుసంవర్ధక, యువజన, న్యాయ లేదా మత్స్య శాఖ కేటాయించే అవకాశం ఉన్నట్లు కాంగ్రెస్ సీనియర్ నేతల్లో చర్చ జరుగుతోంది. సీఎం రేవంత్ రెడ్డి తొలిదశ మంత్రివర్గ కూర్పు సమయంలో శాఖల కేటాయింపుపై హైకమాండ్ అభిప్రాయాన్ని పరిగణనలోకి తీసుకున్నట్లు పార్టీ వర్గాలు వెల్లడించాయి. తెలంగాణ మంత్రివర్గ విస్తరణ పూర్తయిన నేపథ్యంలో శాఖల కేటాయింపుపై చర్చ ఊపందుకుంది. దీనిపై అధిష్ఠానంతో చర్చించేందుకు సీఎం రేవంత్‌రెడ్డి



ఢిల్లీ చేరుకోనున్నారు. మంత్రుల శాఖల పునర్ వ్యవస్థీకరణపై అధిష్ఠానంతో చర్చించనున్నారు. మంత్రుల శాఖల్లో పెద్ద మొత్తంలో మార్పులు, చేర్పులు జరగనున్నట్లు పార్టీలో చర్చ జరుగుతోంది. ఆర్థిక, పౌర సరఫరాలశాఖ మంత్రుల మార్పుపై ఏఐసీసీ అధిష్ఠానంతో సీఎం చర్చించనున్నట్లు తెలుస్తోంది. మున్సిపల్, విద్యాశాఖ, ఇతర శాఖల కేటాయింపుల పైనా చర్చించే అవకాశముంది. ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు కీలకమైన హోంశాఖ ఇచ్చే అవకాశం ఉన్నట్లు పార్టీ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

మిగతా 2లో..

# ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయట పెట్టాలి



- ఎందరో కార్యకర్తల ఉసురు పోసుకున్న దుర్మార్గుడు
- జడ్జిలతో సహా ఎందరో ఫోన్లు ట్యాప్ చేసిన నీచుడు
- ప్రభాకర్ రావుకు అమెరికాలో కెసిఆర్ కుటుంబం కౌన్సిలింగ్
- కాంగ్రెస్ పాలనలో ఒక్క అవినీతి కేసు కూడా గట్టెక్కడం లేదు
- కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్

**హైదరాబాద్,జూన్9(వార్త వేదిక సూర్య):** మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు .. నీచుడు, అతను మామూలోడు కాదు, ఎంతో మంది ఉసురుపోసుకున్నాడని కేంద్ర హోంశాఖ సహాయమంత్రి బండి సంజయ్ తీవ్ర స్థాయిలో ఆరోపణలు గుప్పించారు. పథకం ప్రకారమే ప్రభాకర్ రావు లొంగి పోయి సిట్ విచారణకు హాజరయ్యాడన్నారు. అమెరికాలోనే ప్రభాకర్ రావుకు కేసీఆర్ కుటుంబంతో కౌన్సిలింగ్ తంతు పూర్తయ్యిం దని బండి వ్యాఖ్యానించారు. మాలాంటి అనేక మంది కార్యకర్తల ఉసురుపోసుకున్న వ్యక్తి ప్రభాకర రావు అని బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. సిట్ విచారణలో మాజీ చీఫ్ ప్రభాకర్ రావు ఇచ్చిన స్టేట్‌మెంట్‌ను బహిరంగ పర్చాలని బండి సంజయ్ తెలంగాణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫోన్ ట్యాపింగ్ కేసులో నిందితుడిగా ఉన్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావు పథకం మేరకే లొంగి పోయారని కేంద్ర మంత్రి బండి సంజయ్ వ్యాఖ్యానించారు. సిట్ విచారణలో ఆయన ఇచ్చిన వాంగ్మూలాన్ని బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు. ప్రభాకర్‌రావుకు కేసీఆర్

మిగతా 2లో..

# గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

- నాటేందుకు సిద్ధంగా 40 లక్షల తాటి మొక్కలు
- అన్ని కులాలకు ప్రాధాన్యం ఇచ్చిన కాంగ్రెస్
- ఖమ్మంలో గౌడకుల కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపనలో పొన్నం
- హాజరైన మంత్రులు, భట్టి తదితరులు



**ఖమ్మం,జూన్9(వార్త వేదిక సూర్య):** గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పని చేస్తుందని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే.. 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయన్నారు. గీత కార్మిక బిడ్డగా తాను మంత్రిగా పని చేస్తున్నా అని, రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్ట పడండని సూచించారు. కుల వృత్తి పరంగా చేసేవారు చేయండని, కానీ పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలన్నారు. తాజా మంత్రివర్గ విస్తరణలో కూడా కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. ఖమ్మం జిల్లా రఘునాథపాలెం మండలంలో గౌడ

మిగతా 2లో..

# జగిత్యాల అభివృద్ధికి నిధులు మంజూరు చేసిన సీఎం రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



**జగిత్యాల, జూన్ 9 (వార్తా వేదిక సూర్య):** జగిత్యాల పట్టణం లో నూతనంగా విలీనం అయిన ప్రాంతాలకు 20 కోట్లు నిధులు,జగిత్యాల పట్టణానికి స్పెషల్ గ్రాంట్ కింద 50 కోట్ల నిధులు,రాయికల్ మున్సిపల్ అభివృద్ధికి 15 కోట్లు మొత్తం గా 85 కోట్లు రాయికల్, జగిత్యాల పట్టణ అభివృద్ధికి కోరగానే నిధులు మంజూరు చేసిన గౌరవ తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారిని వారి నివాసం లో కలిసి పుష్ప గుచ్చన్ని అందజేసి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ గారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి తో కలిసి పని చేసి జగిత్యాల పట్టణ అభివృద్ధికి, యావర్ రోడ్డు విస్తరణకు కృషి చేస్తానని,మంజూరైన నిధులతో పట్టణంలో మౌలిక సదుపాయాల కల్పన అభివృద్ధికి కృషి చేస్తానని అన్నారు ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్.



# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

- కేబినేట్ ఆమోదంతోనే నిర్మాణానికి ఆమోదం
- సీడబ్ల్యూసి, మహారాష్ట్ర అభ్యంతరాలతో మేడిగడ్డకు మార్పు
- సమిష్టి నిర్ణయంతోనే మేడిగడ్డ నిర్మాణం
- అధికారులు, నిపుణులతో చర్చించాకే కార్యాచరణ
- కమిషన్ ముందు హరీష్ రావు వాంఙ్మూలం
- ఆధారాలు కూడా సమర్పించానని మీడియాకు వెల్లడి

**హైదరాబాద్,జూన్9 (వార్త వేదిక సూర్య):** మంత్రివర్గం ఆమోదంతోనే అన్ని బ్యారేజీల నిర్మాణం జరిగిందని చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్లే రీడిజైనింగ్ చేసినట్లు కమిషన్‌కు తెలిపినట్లు హరీష్ రావు చెప్పారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మారిందని తెలిపారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని మాత్రమే విశ్రాంత ఇంజినీర్లు చెప్పారని హరీష్ రావు తెలిపారు. మాజీ మంత్రి

మిగతా 2లో..

# సుదర్శన్ రెడ్డి అనుచరుల రాజీనామా

- నేడు బోధన్ బంద్‌కు పిలుపు

**బోధన్,జూన్9(వార్త వేదిక సూర్య):** నిజామాబాద్ జిల్లా బోధన్ నియోజకవర్గంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల మధ్య భగ్గుమంటున్నారు. ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి



రాకపోవడంతో సుదర్శన్ రెడ్డి అనుచరులు ఆందోళనకు దిగారు. బోధన్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆ పార్టీ, పదవులకు మూకుమ్మడిగా రాజీనామా చేశారు. మంగళవారం బోధన్ బందుకు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. సుదర్శన్ రెడ్డి అనుచరులు రాజీనామా పత్రాలను టిపిసిసి చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అందజేయడానికి హైదరాబాద్ కు బయలుదేరారు. సీనియర్లను కాదని కొత్తగా పార్టీలోకి వచ్చిన వారికి మంత్రి పదవులు ఇచ్చారని సుదర్శన్ రెడ్డి అనుచరులు మండిపడుతున్నారు. లోకల్ బాడీ ఎన్నికలలోపు సుదర్శన్ రెడ్డికి మంత్రి పదవి ఇవ్వకపోతే బోధన్, నిజామాబాద్ జిల్లాలో కాంగ్రెస్ పార్టీని భూస్థాపితం చేస్తామని సుదర్శన్ రెడ్డి అనుచరులు హెచ్చరించారు.

# కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

- అంగన్‌వాడీల్లో చిన్నారుల ప్రవేశం
- జిల్లా కలెక్టర్లు చొరవ తీసుకోవాలి : మంత్రి సీతక్క

**హైదరాబాద్,జూన్9(వార్త వేదిక సూర్య):** అంగన్వాడీలు ఈనెల 11న తెరుచు కోనున్నాయని, అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండని కలెక్టర్లకు మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. శిథిలావస్థలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండని సూచించారు. కొత్తగా వెయ్యి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నామని, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండని చెప్పారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నామని, పాఠశాల తెరిచే రోజు విద్యార్థులందరికి యునిఫామ్‌లు పంపిణీ చేస్తామని మంత్రి సీతక్క తెలిపారు. సచివాలయంలో మంత్రి సీతక్క, సీఎస్



మిగతా 2లో..




# మల్‌రెడ్డికి బుజ్జగింపులు

- పరామర్శించిన మంత్రి శ్రీధర్ బాబు

**రంగారెడ్డి,జూన్9(వార్త వేదిక సూర్య):** మంత్రివర్గ విస్తరణలో చోటు దక్కకపోవడంతో అసంతృప్తిగా ఉన్న ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డిని సోమవారం మంత్రి శ్రీధర్ బాబు తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి తొర్రూర్‌లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి మాట్లాడారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. గడిచిన పది సంవత్సరాలు పార్టీ అధికారంలో లేకున్నా పార్టీ కార్యకర్తలు, పార్టీని కాపాడిన నేత మల్‌రెడ్డి రంగారెడ్డి అన్నారు. మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకులు అని ఆయన

మిగతా 2లో..



www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# జిల్లా కలెక్టర్‌కి బీసీ సంఘాల ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేత

నల్లగొండ,జూన్ 09 (వార్త వేదిక సూర్య): ఉమ్మడి నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి బీసీ గురుకులల్లో కనీసం విద్యార్హతలు లేకుండా హైదరాబాదులోని వి ఎల్ మార్కెటింగ్ ఏజెన్సీ ద్వారా నియమించబడిన, ల్యాబ్ అటెండర్లు మరియు అటెండర్లను తక్షణమే తొలగించాలని, బీసీ గురుకుల ఆర్ సి ఓ పై జిల్లా కలెక్టర్ కి బీసీ సంఘాల ఆధ్వర్యంలో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్ మరియు బీసీ రాజ్యాధికార సమితి నల్గొండ జిల్లా అధ్యక్షులు కర్నాటి యాదగిరి మాట్లాడుతూ.. నల్గొండ జిల్లా వ్యాప్తంగా ఉన్నటువంటి అన్ని బీసీ గురుకులాల్లో ల్యాబ్ అటెండర్ ఉద్యోగానికి ఇంటర్మీడియట్ సైన్స్ గ్రూపు చదివి ఉండాల్సినప్పటికి, కనీసం అర్హత లేకుండా పదో తరగతి చదవని వ్యక్తులకు కూడా ల్యాబ్ అటెండర్‌గా మరియు అటెండర్లుగా హైదరాబాదులోని విఎల్ మార్కెటింగ్ ఏజెన్సీ ద్వారా రిక్రూట్ చేశారని తక్షణమే వారిని తొలగించాలని అన్నారు. ఒకవైపు డిగ్రీలు చదివి నిరుద్యోగులు పట్టా సర్టిఫికెట్ తీసుకొని రోడ్లమీద తిరుగుతుంటే, క్వాలిఫికేషన్ లేని వాళ్ళకి ఉద్యోగ అవకాశాలు కల్పించడం వల్ల వచ్చిరాని చదువుల తోటి విద్యార్థులు నష్టపోయే ప్రమాదం ఉందని అన్నారు.

# మల్‌రెడ్డికి బుజ్జగింపులు

(మొదటి పేజీ తరువాయి)
ఆవేదనను పార్టీ పెద్దల దృష్టికి తీసుకెళ్తానని తెలిపారు. ఇప్పటికే కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మహేష్‌కుమార్ గౌడ్, ఇతర పార్టీ పెద్దలు మల్‌రెడ్డి రంగారెడ్డిని కలిసి మాట్లాడారని అన్నారు. ఇబ్రహీంపట్నం కాంగ్రెస్ కార్యకర్తలు ఎవరూ నిరుత్సహనికి గురి కాకుడదని సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర రోడ్లు అభివృద్ధి సంస్థ కార్పోరేషన్ చైర్మన్ మల్‌రెడ్డి రాంరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# కొత్తగా వెయ్యి అంగన్‌వాడీల నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)
రామకృష్ణారావు ఆధ్వర్యంలో ఇందిరా మహిళా శక్తి కార్యకలాపాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. మహిళా సంఘాలచే సోలార్ ప్లాంట్స్‌పెట్రోల్ బంక్స్ ఏర్పాటు, నూతన మహిళ సభ్యుల గుర్తింపు, కిశోర బాలికలుదివ్యాంగులువయోధిక మహిళా సంఘాల ఏర్పాటు, ఇందిరమ్మ మహిళా శక్తి భవనాల నిర్మాణ పనుల పురోగతి, మహిళా సంఘాలచే ప్రభుత్వ పాఠశాలల స్కూల్ యునిఫామ్‌ల సరఫరా తదితర అంశాలపై మంత్రి సీతక్క సమీక్ష నిర్వహిచారు. ఈ సందర్భంగా మంత్రి సీతక్క మాట్లాడుతూ... 'కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేసే లక్షంతో కలెక్టర్లు పనిచేయాలి. తెలంగాణ రైజింగ్ 2047 సాకారం కావాలంటే మహిళా సంఘాలను బలోపేతం చేయాలి. మహిళా సంఘాలచే సోలార్ ఎలాంట్లు, పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయించేలా కలెక్టర్లు కృషి చేయాలి. అక్టోబర్ 2న సోలర్ ఎ÷-లాంట్లు ప్రారంభించే లక్ష్యంతో కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలి. ఇప్పటికే జిల్లాల వారిగా సోలార్ ఇనస్టాలేషన్ కంపెనీలతో ఒప్పందాలు జరిగాయి. వారితో సమన్వయం చేసుకుని సోలార్ ఎలాంట్ల పనులు ప్రారంభించాలని అన్నారు. '22 జిల్లాల్లో ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణ పనులను నవంబర్ లోపు పూర్తి చేయాలి. ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలకు పేద పిల్లలు వస్తారు. అంగన్వాడీలు, ప్రభుత్వ బడులు బాగుంటేనే తెలంగాణ బాగుంటుంది. వాటి ప్రభావం తెలంగాణ భవిష్యత్తు మీద ఉంటుంది. కాబట్టి వాటిపై స్పెషల్ ఫోకస్ పెట్టండి. ప్రభుత్వ పాఠశాల విద్యార్దులకు యునిఫామ్‌లను మహిళా సంఘాలచే కుట్టిస్తున్నాము. ఈ విద్యా సంవ్సరానికి సంబంధించి 90 శాతం యునిఫామ్ కుట్టు పనులు పూర్త య్యాయి. పాఠశాల తెరిచే రోజు విద్యార్దులందరికి యునిఫామ్‌లను పంపిణి చేస్తాం. గతంలో స్కూల్లు స్టార్ట్ అయిన ఆరు నెలల తర్వాత యునిఫామ్‌లు అందేవి. అంగన్వాడీలు ఈనెల 11న తెరుచుకోనున్నాయి. అంగన్వాడీల్లో చిన్నారులు చేరేలా చర్యలు చేపట్టండి. ప్రైవేటు, ప్లే స్కూల్లకు దీటుగా అంగన్వాడీలను తీర్చిదిద్దండి. శిధిలావస్తలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలను సమీపంలోని ఖాళీ ప్రభుత్వ భవనాల్లోకి మార్చండి. కొత్తగా వేయి అంగన్వాడీ భవనాలు నిర్మించబోతున్నాం, వాటికి కావాల్సిన స్థలాలను సేకరించండి' అని మంత్రి కలెక్టర్లకు సూచించారు. అత్యంత పేదరికంలో ఉన్నవాళ్లు, మారుమూల ప్రాంత మహిళలు, ఎస్టీ మహిళలు ఇంకా స్వయం సహాయక సంఘాల (ఎస్‌హెచ్‌జీ)ల్లో తక్కువగా ఉన్నారు. ప్రైవేటు వడ్డీ వ్యాపారుల చేతిలో పేదల మహిళలు ఇబ్బందులు పడుతున్నారు. అందుకే అర్హులైన ప్రతి మహిళా ఎస్‌హెచ్‌జీలో ఉండేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి. దివ్యాంగుల ధృవీకరణ పత్రాల కోసం 38 ఆసుపత్రుల్లో పరీక్షలు నిర్వహిస్తున్నాం. సకాలంలో దివ్యాంగులకు ధృవీకరణ పత్రాలు అందేలా కలెక్టర్లు చర్యలు తీసుకోవాలి' అని మంత్రి సీతక్క కలెక్టర్లను ఆదేశించారు.

# కొత్త మంత్రులకు శాఖల కేటాయింపు!

(మొదటి పేజీ తరువాయి)
శ్రీధర్‌బాబుకు ఐటీతోపాటు ఇతర శాఖలు కేటాయించే అవకాశముంది. ఇదిలావుంటే ఏడాదిన్నర తరవాత విస్తరణతో కొందరు అలకబూనారు. వారిని కాంగ్రెస్ ఇన్‌ఛార్జ్ మీనాక్షి నటరజాన్ బుజ్జగించారు. రాష్ట్రంలో పది ఉమ్మడి జిల్లాలకు మంత్రివర్గంలో స్థానం లేకుండా పోయిందని ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి వాపోయారు. ఇప్పటివరకు స్థానం దక్కని ప్రతి జిల్లాకు మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇచ్చిన జిల్లాలకే రెండు, మూడు మంత్రి పదవులు ఇవ్వడం ఏమిటని ప్రశ్నించారు. రాష్ట్రానికే గుండెకాయలాంటి హైదరాబాద్, రంగారెడ్డి జిల్లాలను విస్మరించొద్దని, రాష్ట్ర జనాభాలో ఈ రెండు జిల్లాల్లోనే 47శాతం ఉన్నారని గుర్తుచేశారు. మంత్రిపదవి విషయంలో అధిష్ఠానం తన మొర వినలేదని ఆవేదన వ్యక్తంచేశారు. మంత్రివర్గ విస్తరణ అనంతరం పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్‌గౌడ్, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆదివారం మల్‌రెడ్డి నివాసానికి వచ్చి మంత్రి పదవి విషయంలో బుజ్జగించారు. మల్‌రెడ్డి మీడియాతో మాట్లాడుతూ కార్యకర్తల డిమాండ్ మేరకే తాను మంత్రి పదవి అడుగుతున్నట్టు చెప్పా రు. కార్యకర్తలు లేకుండా తాము పనిచేయలేమని, పార్టీ కష్టాల్లో ఉన్నప్పుడు కాపాడింది తామేనని చెప్పారు. పార్టీ లైన్‌లోనే ఉండి పనిచేస్తానని తెలిపారు. అధిష్ఠానం పొరపాటు చేయవద్దని కోరినట్టు చెప్పారు. పార్టీలో కొత్తగా వచ్చినవారికి పదవులిస్తే ఎన్నో ఏళ్లుగా పార్టీని నమ్ముకుని పనిచేస్తున్న కార్యకర్తలు బాధపడుతున్నారని తెలిపారు. అధిష్ఠానానికి తన గోడును చెప్పేందుకు అవకాశమివ్వాలని టీపీసీసీ అధ్యక్షుడిని కోరినట్టు తెలిపారు. మంత్రి పదవి విషయంలో రాహుల్‌గాంధీ ఏ నిర్ణయం తీసుకున్నా సమ్మతిస్తామని, పార్టీకి నష్టం జరుగుతున్నదని అధిష్ఠానం దృష్టికి తీసుకొచ్చినా దిద్దుబాటు చర్యలు తీసుకోవటం లేదని వాపోయారు.

# ఆకస్మిక తనిఖీలు నిర్వహించిన మంత్రి





నల్లగొండ,జూన్ 09 (వార్త వేదిక సూర్య): తెలంగాణ రాష్ట్ర రోడ్లు మరియు భవనాలు,సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్లగొండ జిల్లాలోని మున్సిపల్ కార్యాలయం మరియు ఆర్డీఓ కార్యాలయాలను ఆకస్మికంగా సందర్శించి అక్కడి పరిపాలనా పరిస్థితులు,అధికారుల పనితీరు, ప్రజలకు అందుతున్న సేవల తీరును సమీక్షించారు..
ఈ సందర్భంగా మంత్రి పలు ఫైళ్లను పరిశీలించి,అధికారులను ప్రశ్నించారు.ప్రజలకు నాణ్యమైన సేవలు అందించడంలో ఏ విఫలత కూడా సహించబోమని హెచ్చరించారు.ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రత్యక్షంగా విని,తగిన సూచనలు కూడా ఇచ్చారు.జిల్లా అభివృద్ధిలో ప్రతి అధికారికుడు తన బాధ్యతను నిబద్ధతతో నిర్వహించాలని మంత్రి అన్నారు.ఈ ఆకస్మిక తనిఖీలు జిల్లా పరిపాలనలో జవాబుదారీతనాన్ని పెంపొందించడానికి,ప్రజల నమ్మకాన్ని పెంచడానికి దోహదపడతాయని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

# నిబంధనల మేరకే కాళేశ్వరం నిర్మాణం

(మొదటి పేజీ తరువాయి)
హరీష్‌రావు కాళేశ్వరం కమిషన్ విచారణ ముగిసింది. కమిషన్ నోటీసులు ఇచ్చిన నేపథ్యంలో సోమవారం హరీష్‌రావు విచారణకు హాజరయ్యారు. ఈ సందర్భంగా పలు అంశాలపై కమిషన్.. హరీష్ రావును ప్రశ్నించింది. సుమారు 45 నిమిషాల పాటు హరీష్‌రావు విచారణ కొనసాగింది. అనంతరం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. కమిషన్‌కు అన్ని ఆధారాలు సమర్పించానని తెలిపారు. మిషన్ చైర్మన్ పీసీ ఘోష్ అడిగిన అన్ని ప్రశ్నలకు హరీశ్‌రావు సమాధానం ఇచ్చారు. మొత్తం 20 ప్రశ్నలు అడగ్గా.. ప్రతి ప్రశ్నకు హరీశ్‌రావు ఆధారాలు సమర్పిస్తూ సమాధానం ఇచ్చారు. ప్రధానంగా కాళేశ్వరం కార్పొరేషన్, డిజైన్ల మార్పుపై కమిషన్ హరీశ్‌రావును ప్రశ్నించింది. బ్యారేజీలలో నీళ్లను నింపడం, డిజైన్లు తయారీపై కమిషన్ ప్రశ్నించింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టే మేడిగడ్డ నిర్మాణం జరిగిందని హరీశ్‌రావు తెలిపారు. కమిషన్ ముందు కాళేశ్వరం ప్రాజెక్టు డిజైన్‌ను హరీశ్‌రావు చూపించారు. కమిషన్ ముందు జీవోలు, డాక్యుమెంట్ ఆధారంగా సమాధానాలు చెప్పిన హరీష్ రావు. ఇరిగేషన్ మంత్రిగా ఎన్ని రోజులు పనిచేశానని హరీశ్‌రావును కమిషన్ ప్రశ్నించింది. జీవో 115 మంత్రుల సబ్ కమిటీ ఎందుకు ఏర్పాటు చేశారు? మంత్రుల సబ్ కమిటీ ఏ అంశాలపై స్టడీ చేసింది? అని అడగ్గా రైతులకు ఎక్కువ సంఖ్యలో నీళ్లు అందించడానికి అప్పటి ప్రభుత్వం సబ్ కమిటీ ఏర్పాటు చేసిందని హరీష్ రావు తెలిపారు..సబ్ కమిటీలో తుమ్మల నాగేశ్వరరావు ఈటల రాజేందర్ హరీష్ రావు ఉన్నారు.సీడబ్ల్యూసీ, రిటైర్డ్ ఇంజనీర్ల సూచనల మేరకు మేడిగడ్డ నిర్మాణం జరిగింది. మహారాష్ట్ర ఒప్పుకోలేదు కాబట్టి... తుమ్మిడిహట్టి వద్ద నుంచి మేడిగడ్డకు మార్చాం. 16 లక్షల కంటే ఎక్కువ ఆయకట్టుకు నీళ్లు ఇవ్వాలంటే... రిజర్వాయర్ల సంఖ్య పెంచాలని,సీడబ్ల్యూసీ సూచనల మేరకే బ్యారేజీలు, రిజర్వాయర్ల సంఖ్య పెంచాం. మేడిగడ్డ నిర్మాణం ఒక్కరి నిర్ణయం కాదు.. మేడిగడ్డ నిర్మాణానికి ముందు మంత్రులు అధికారులు అనేక సార్లు భేటీ అయ్యారు. వ్యాప్కాన్స్ సంస్త నివేదికల ఆధారంగా మేడిగడ్డ అన్నారం సుందిళ్ల బ్యారేజీలు నిర్మించాం. మేడిగడ్డ నిర్మించాలని రిటైర్డ్ ఇంజనీర్లు సైతం రిపోర్టులు ఇచ్చారని వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు రీ డిజైన్, కార్పొరేషణ్ ఏర్పాటు కేబినెట్ అనుమతులపై హరీష్‌రావును కమిషన్ ప్రశ్నించింది. కాళేశ్వరం కమిషన్ అడిగిన ప్రశ్నలకు సమాధానం చెప్పానని, నోటి మాటలే కాదు.. ఆధారాలు కూడా సమర్పించానని చెప్పారు. కమిషన్ ఎదుట హాజరై రాజకీయాలు మాట్లాడటం సరికాదని ఆయన అన్నారు. ప్రాణహిత చేవెళ్ల ప్రాజెక్ట్‌ను 7 ప్యాకేజీలుగా విభజించి.. గతంలో పనులు చేశారని, తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని ప్రశ్నించారని, మహారాష్ట్రతో జరిపిన చర్చల మినిట్స్‌ను కూడా కమిషన్‌కు అందించానని హరీష్‌రావు తెలిపారు. తమ్మిడిహట్టి దగ్గర ప్రాజెక్ట్ నిర్మాణానికి.. అప్పటి మహారాష్ట్ర ప్రభుత్వం ఒప్పుకోలేదని..ఈ క్రమంలో తెలంగాణ, మహారాష్ట్ర మధ్య 5, 6 సమావేశాలు జరిగాయని, ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పినట్లు చెప్పానన్నారు. కేసీఆర్ స్వయంగా ముంబై వెళ్లి అడిగినా ఆ ప్రభుత్వం ఒప్పుకోలేదని చెప్పినట్లు హరీష్‌రావు తెలిపారు. ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు. కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, దిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం అని హరీశ్‌రావు అన్నారు.

# గౌడ్‌ల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం కృషి

(మొదటి పేజీ తరువాయి)
కమ్యూనిటీ హాల్ నిర్మాణంకు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డిలు శంకుస్థాపన చేశారు.
మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ... 'గౌడ్‌లకు సంబంధించి కమ్యూనిటీ హాల్ కట్టుకోవాలని నన్ను, మహేష్ కుమార్ గౌడ్‌ను బాలసాని లక్ష్మి నారాయణ కలిశారు. ప్రభుత్వం గౌడ్‌ల సంక్షేమం కోసం పని చేస్తుంది. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం మంత్రుల వద్ద మాట తీసుకున్నా. కమ్యూనిటీ హాల్ నిర్మాణం కోసం కాంట్రిబ్యూషన్ ఎక్కువ తీసుకుంటే ప్రేమ ఎక్కువగా ఉంటుంది. 6 కోట్లతో తెలంగాణలో రెండవ స్థానంలో నేను నిర్మించిన గౌడ భవన్ ఉంటుంది. వేములవాడలో 45 రూమ్‌లతో సత్రం కడుతున్నాం. కుల వృత్తి పరంగా చేసేవాళ్లు చేయండి కానీ.. పిల్లలకు చదువే ప్రధానంగా ఉండేలా చదివించాలి' అని అన్నారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశిస్తే 40 లక్షల తాటి మొక్కలు సిద్ధంగా ఉన్నాయి. రాహుల్ గాంధీ ఆదేశాల మేరకు తెలంగాణ ప్రభుత్వం కులగణన చేసింది. కులగణన జరిగే సమయంలో ఎందుకు అని అందరూ ప్రశ్నించారు. నిన్న జరిగిన మంత్రివర్గ విస్తరణలో కూడా ప్రభుత్వం అన్ని కులాలకు అవకాశం ఇచ్చింది. గీత కార్మిక బిడ్డగా నేను మంత్రిగా పని చేస్తున్నా. రాబోయే కాలంలో అందరూ ఉన్నత స్థానంలో కొనసాగేలా కష్టపడండి. ముగ్గురు మంత్రుల కోసం, ఎంపీ కోసం పని చేయండి' అని మంత్రి పొన్నం ప్రభాకర్ చెప్పుకొచ్చారు. భగవంతుడు ఏదో కులంలో మన పుట్టుకకు అవకాశం ఇచ్చాడని, తాను గౌడ కులంలో జన్మించానని, అందుకు ఎంతో గర్విస్తున్నాను అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదన్నారు. కుల వ్యవస్థ, కుల వృత్తులు లేనిదే దేశం లేదు అని.. కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలన్నారు. గౌడ వృత్తిని గొప్ప వృత్తిగా చెప్పుకోవాలని, ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు అని పేర్కొన్నారు. వెనుకబడ్డ తరగతుల వారికి



సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష అని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు. మనం పుట్టిన కులాన్ని గౌరవించాలి కానీ.. ఇతర కులాలను తక్కువ చేయకూడదు. హైదరాబాద్‌లో కొన్ని ఫంక్షన్ హాల్స్, అందులో అయ్యే ఖర్చులు చూస్తే.. పేదవాడి జీవితం మొత్తం నడుస్తుందని అనిపిస్తుంది. హిమాయత్ నగర్ గౌడ సంఘం కమ్యూనిటీ హాల్ నిర్మించారు.
నిజాంబాద్‌లో రెండున్నర ఎకరాల్లో కడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ అందరికీ సముచిత స్థానం ఇస్తుంది. కుల వ్యవస్థ లేనిదే దేశం లేదు, కుల వృత్తులు లేనిదే కూడా దేశం లేదు. అందుకే కుల వృత్తులు అంతరించిపోకుండా ప్రభుత్వాలు పని చేయాలి. గౌడ వృత్తి గొప్ప వృత్తిగా చెప్పుకోవాలి. ప్రతిరోజు గౌడ్‌లు తాటి చెట్టు ఎక్కి దిగడం అంత ఆషామాషీ కాదు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీకి కంచుకోట. రేవంత్ రెడ్డి సీఎం, భట్టి విక్రమార్క డిప్యూటీ సీఎం అయ్యారు అంటే.. కారణం ఖమ్మం జిల్లానే' అని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. రాహుల్ గాంధీ ఆదేశాలతో రెడ్డి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, దళిత బిడ్డ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కులగణన చేశారు. రిజర్వేషన్ తీసుకుని వచ్చిన తర్వాతనే ఎన్నికలకు వెళ్దామని చెప్పిన ఘనత కాంగ్రెస్ పార్టీది. అగ్రవర్ణాలు బ్రతికినట్లుగా కింది వర్గాలు కూడా బ్రతికేలా చూసేది కాంగ్రెస్ పార్టీ. సమాజంలో ఉన్న వ్యక్తులు, ముఖ్యంగా పేద వారికి ఫలాలు అందాలనే ఆలోచన కాంగ్రెస్ పార్టీది. గత ప్రభుత్వం 10 ఏళ్లు అధికారంలో ఉండి ఒక్క ఇల్లు కూడా ఇవ్వలేదు. వెనుకబడ్డ తరగతుల వారికి సమన్యాయం చేయాలనేది కాంగ్రెస్ పార్టీ ఆకాంక్ష. వచ్చే సంవత్సరం నాటికి కమ్యూనిటీ హాల్ పూర్తి చేసుకునే బాధ్యత డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డిలదే. కులాలను, మతాలను ఇష్టపడితే తప్పులేదు.. ఇతర కులాలను, మతాలను కించపరచడం తప్పు' అని మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ మనకి దేవాలయం వంటిది. కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖమ్మం జిల్లా ఎంతో తోడ్పాటు అందించింది. నైపుణ్యం, చైతన్యం ఖమ్మం జిల్లాలో ఉంది. అధికారంలోకి వచ్చి 18 మాసాలు గడించింది. లక్ష 78 వేల కోట్ల విదేశీ నిధుల తెచ్చాం. పదేళ్ల పాటు రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టారు. అప్పుల ఊబిలోకి నెట్టి బీఆర్ఎస్ పలాయనం బాట పట్టింది. ఈ నెలలో కార్పొరేషన్, డైరెక్టర్లను భర్తీ చేస్తాం. గుజరాత్ తరహాలో పార్టీ పదవుల ఎంపిక వుంటుంది. కార్యకర్తలను నమ్ముకున్న పార్టీ కాంగ్రెస్. క్రింది స్థాయి కార్యకర్తలకు న్యాయం జరుగుతుంది. మీ శ్రమ వల్లనే అధికారంలోకి వచ్చాం' అని పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు.

# ప్రభాకర్ రావు స్టేట్‌మెంట్ బయట పెట్టాలి


(మొదటి పేజీ తరువాయి)
కుటుంబంతో అమెరికాలో కౌన్సిలింగ్ పూర్తయిందని అందుకే ఆయన లొంగిపోయారని చెప్పారు. కాంగ్రెస్, భాజపా, భారాస నేతల ఫోన్లు ట్యాప్ చేశారని విమర్శించారు. జడ్జిల ఫోన్లు కూడా ట్యాప్ చేసిన ఘనుడు ప్రభాకర్‌రావు అన్నారు. ఎవరి ఆదేశాలతో ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాలి. ఫోన్ ట్యాప్ చేసి ఏం చేశారు? ఆడియోలు ఎవరికి పంపారు? ట్యాపింగ్ ఆడియోలను అడ్డుపెట్టుకొని ఎవరిని బెదిరించారు అన్న విషయాలు బయటకు రావాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోంది. కాంగ్రెస్ వచ్చాక ఒక్క అవినీతి కేసు విచారణ ముందుకు సాగలేదు. ప్రభాకర్‌రావు, సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ డిమాండ్ చేశారు. ఎందుకంటే సీఎం రేవంత్ రెడ్డిపైనే కాదు...నాతోపాటు కాంగ్రెస్, బీజేపీ, బీఆర్ఎస్ నేతలు, జడ్జీల ఫోన్లను కూడా ప్రభాకర్ రావు ట్యాప్ చేసిన ఘనడు. ప్రభాకర్ రావు వల్ల అనేక మంది జీవితాలు నాశనమైనయ్. ఎన్నో కుటుంబాలు రోడ్డునపడ్డాయ్. భార్యాభర్తలు మాట్లాడుకున్న సంభాషణలను కూడా ట్యాప్ చేసిన నీచుడు.. ఆయన వల్ల భార్యాభర్తలు ఫోన్లో మాట్లాడుకోలేని దుస్థితిని కల్పించారు
ఎవరి ఆదేశం మేరకు ఫోన్ ట్యాపింగ్ చేశారో ప్రజలకు తెలియాల్సిన అవసరం ఉందన్న బండి సంజయ్.. ఫోన్ ట్యాపింగ్ చేశాక వాటిని ఏం చేశారు? ట్యాపింగ్ ఆడియోలను ఎవరికి పంపారు.. ఆ ఆడియోలను అడ్డుపెట్టుకుని ఎవరెవరిని బెదిరించారు? అన్నవి బహిర్గతం కావాలని బండి సంజయ్ అన్నారు. కోర్టు నిబంధనలకు లోబడే ప్రభాకర్ రావుపై కఠిన చర్యలు తీసుకోవాలని.. ఇప్పటికే కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు విశ్వాసం సన్నగిల్లుతోందని..18 నెలల పాలనలో ఏ ఒక్క అవినీతి కేసులో కూడా విచారణ ముందుకు సాగలేదని బండి విమర్శించారు. ఇకనైనా కోర్టులో గట్టిగా వాదనలు విన్పించాలని, ప్రభాకర్ రావు సహా ఆయన వెనుకున్న సూత్రధారులను దోషులుగా తేల్చాల్సిందేనని బండి సంజయ్ అభిప్రాయ పడ్డారు. ఇలా ఉండగా, గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రాజకీయ నాయకులు, ప్రజాప్రతినిధుల ఫోన్లు టాప్ చేసినట్లు పెద్ద ఎత్తున ఆరోపణలు ఎదుర్కొంటున్న ప్రణీత్ రావు వ్యవహారం అనేక మలుపులు తిరుగుతోంది. ఫోన్ ట్యాపింగ్‌లో ప్రణీత్‌కు అండగా ఉన్నారంటున్న ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్ రావు అమెరికా వెళ్లి చాలా కాలం అక్కడే ఉండిపోయారు. ఇప్పుడు సుప్రీం ఆదేశాలతో హైదరాబాద్ వచ్చి సిట్ విచారణకు హాజరయ్యారు. ప్రభాకర్‌రావు ఆదేశాల మేరకే తాను సమాచారాన్ని ధ్వంసం చేశానని ప్రణీత్‌రావు వెల్లడించిన సంగతి తెలిసిందే. కాగా, 2018 నుంచే తెలంగాణలో అక్రమ ట్యాపింగ్ దందా మొదలైనట్లు పోలీసులు గుర్తించారు. కాగా, మాజీ ఐపీఎస్, మాజీ ఇంటెలిజెన్స్ చీఫ్ ప్రభాకర్‌రావు బంధువే ప్రణీత్ రావు. ప్రణీత్ కెరీర్‌లో అడుగడుగునా ప్రభాకర్ రావు అండగా ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభాకర్ రావు నల్గొండ ఎస్పీగా ఉన్నప్పుడే ప్రణీత్ ప్రొబేషన్ క్లియరెన్స్ అయ్యింది. అలాగే.. ప్రభాకర్ రావు ఎస్ఐబీ చీఫ్ కాగానే.. ప్రణీత్‌కు ఎస్ఐబీలో పోస్టింగ్ లభించింది. ఎస్ఐబీలో ఉన్న ఇతర ఇన్‌స్పెక్టర్లను కాదని ప్రణీత్‌ను వెనకేసుకొచ్చారని ప్రభాకర్‌పై ఆరోపణలు కూడా ఉన్నాయి. ఈ క్రమంలోనే నిబంధనలకు విరుద్దంగా ప్రణీత్‌కు డీఎస్పీగా ప్రమోషన్ ఇప్పించారని కూడా విమర్శలు వచ్చాయి.

# సిఎం పదవిని తాకట్టు పెట్టిన రేవంత్

## రాహుల్, రేవంత్ మాటలను నమ్మి మోసపోయిన జనం

### బిజెపి ఎంపి లక్ష్మణ్ విమర్శలు

హైదరాబాద్,జూన్9(వార్త వేదిక సూర్య): లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ, తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి మాటలు నమ్మి రాష్ట్ర ప్రజలు మోసపోయారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ అన్నారు. 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన, రేవంత్ రెడ్డి 18 నెలల పాలన బేరీజు వేస్తే.. తెలంగాణ సీఎం పాలన ఏందో తెలుస్తుందన్నారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారని, ముఖ్యమంత్రి పదవిని రాహుల్ గాంధీ దగ్గర తాకట్టు పెట్టారని విమర్శించారు. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారని, లంచం ఇస్తే కానీ పనులు జరుగుతలేవని చెబుతున్నారని లక్ష్మణ్ మండిపడ్డారు. సోమవారం నాంపల్లి బీజేపీ కార్యాలయంలో మీడియా సమావేశంలో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. 'ప్రధాని నరేంద్ర మోడీ భారత దేశాన్ని అగ్ర రాజ్యాల సరసన చేర్చారు. భారత్ ఆర్థిక వ్యవస్థను ప్రపంచంలో 4వ స్థానానికి తెచ్చారు. రాహుల్ గాంధీ , రేవంత్ రెడ్డి మాటలు నమ్మి తెలంగాణ ప్రజలు మోసపోయారు. 11 ఏళ్ల మోడీ పాలన, రేవంత్ 18 నెలల పాలన బేరీజు వేస్తే.. రేవంత్ పాలన ఏందో తెలుస్తుంది. రాహుల్ గాంధీని కలవడానికి 45 సార్లు ఢిల్లీకి రేవంత్ వెళ్ళారు. రేవంత్ తన సీటును కాపాడుకునే ప్రయత్నం చేసుకుంటున్నారు. ముఖ్యమంత్రి పదవిని రాహుల్ దగ్గర తాకట్టు పెట్టారు. తెలంగాణ నుండి ఢిల్లీకి మూటలు మోస్తున్నారు. రాహుల్ రాయబారివా లేదా తెలంగాణకు జవాబుదారివా రేవంత్. బీజేపీ భరోసా కార్యక్రమంకి వందల మంది సమస్యలు పట్టుకొని వస్తున్నారు, లంచం ఇస్తే కానీ



పనులు జరుగుతలేవని చెబుతున్నారు. ఈ రోజు కలెక్టర్లు, అధికారులు, మంత్రి పొన్నం ప్రభాకర్‌తో మాట్లాడాను. పనులు జరుగుతాయని మంత్రి హామీ ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ చెప్పారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






# నెరవేరని రాజీవ్ "యువ" కల

**రంగారెడ్డి, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రాజీవ్ యువ వికాసం పథకం అధికారుల నిర్లక్ష్యంతో మూడగులు ముందుకు ఏడగులు వెనక్కు అన్న చందంగా తయారైంది. రంగారెడ్డి జిల్లాలో మొత్తం లక్ష మంది దరఖాస్తు చేసుకున్నారు. ఎస్సి. బిసి. ఎస్టీలలో అర్హులైన లబ్ధిదారులను ప్రభుత్వం ఆదేశించింది. లక్ష రూపాయల లబ్ధిదారులను మొదటి విడతలో ఎంపిక చేయాల్సిన అధికారులు కార్యనిర్వహణలో విఫల మైనారు. కొన్ని మండలాల్లో ఒక్కరు, ఇద్దరినే ఎంపిక చేయడంతో ప్రభుత్వం నిస్సహాయతను వ్యక్తం చేసింది. గ్రామంలో కనీసం 10 మందినైన ఎంపిక చేయాలనుకున్న ప్రభుత్వ లక్ష్యానికి అధికారులు దూరంగ వున్నారు. ఎక్కువ శాతం లబ్ధిదారులు లక్ష రూపాయలకు ఎక్కువ విలువ గల యూనిట్లకే దరఖాస్తు చేసుకున్నారు.



# వాంబే కాలనీ డీసీఎం తగలబెట్టిన ఘటన.. ఉద్రిక్తత


**మైలర్‌దేవ్‌పల్లి, 09 జూన్ (వార్త వేదిక సూర్య):**



ఆదివారం రాత్రి రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని మైలర్‌దేవ్‌పల్లి డివిజన్‌లో ఉద్రిక్తత చోటు చేసుకుంది. వాంబే కాలనీ నుండి పశువుల వ్యర్థాలను డీసీఎం వాహనంలో ఎయిర్‌పోర్ట్ రోడ్ వైపు తరలిస్తున్న సందర్భంలో స్థానికులు తీవ్రంగా అభ్యంతరం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో ప్రజలు ఆగ్రహంతో డీసీఎం వాహనాన్ని తగలబెట్టారు. దీంతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది. సమాచారం అందుకున్న పోలీసులు వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని పరిస్థితిని అదుపులోకి తెచ్చేందుకు లాఠీ ఛార్జ్ చేశారు. ఈ ఘటనలో పలు అరెస్టులు చోటుచేసుకున్నట్లు పోలీసులు తెలిపారు. ప్రస్తుతం పరిస్థితి శాంతియుతంగా ఉన్నప్పటికీ, ప్రదేశంలో పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేశారు.

# ఇందిరమ్మ కాలనీలో నల్ల పోచమ్మ ఆలయ సందర్శన చేసిన ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్

**గండిపేట్, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** బండ్లగూడ జాగిర్ మున్సిపల్ కార్పొరేషన్ 18వ వార్డు ఇందిరమ్మ కాలనీలో స్థానిక మాజీ కార్పొరేటర్ గోకరి శ్రీలత సురేష్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన నల్ల పోచమ్మ దేవాలయాన్ని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం సందర్శించారు. ఈ



కార్యక్రమంలో గుడిమల్కాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ తలారి మల్లేష్ ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పూలపల్లి కృష్ణారెడ్డి, మాజీ కార్పొరేటర్లు సాగర్ గౌడ్, ప్రముఖ నాయకులు పాపయ్య యాదవ్, సంగారెడ్డి హరీష్ గౌడ్, చంద్ర ప్రకాష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అనుమతుల్లేని ప్రైవేటు పాఠశాలలపై చర్యలు తీసుకోవాలి

### - ఎంఈఓకు సిపిఐ వినతి

**గండిపేట్, 09 జూన్ (వార్త వేదిక సూర్య):**
గండిపేట మండల పరిధిలో అనుమతుల్లేకుండా నడుస్తున్న ప్రైవేట్ పాఠశాలలపై తక్షణ చర్యలు తీసుకోవాలని కోరుతూ, మండల విద్యాశాఖాధికారి (ఎంఈఓ) విజయకుమార్‌కు సిపిఐ ఆధ్వర్యంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంలో ఏఐటియుసి రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు, రంగారెడ్డి జిల్లా కార్యదర్శి ఎస్. మల్లేశ్ మాట్లాడుతూ... అనుమతులు లేని పాఠశాలలు సరైన వసతుల్లేకుండా చిన్నచిన్న గదుల్లో విద్యార్థులను బంధించి చదివిస్తుండగా, ఫీజుల వసూలు మాత్రం భారీగా చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్లే గ్రౌండ్ వంటి మౌలిక వసతుల్లేకుండా నిబంధనలు అతిక్రమిస్తూ నడుస్తున్న స్కూళ్లపై వెంటనే చర్యలు తీసుకోకపోతే పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి సీనియర్ నేత ఎం. శంకరయ్య, మండల కార్యదర్శి బాబురావు, శీను, శ్రీకాంత్, సుధాకర్ తదితర నాయకులు పాల్గొన్నారు.



# మైలార్‌దేవ్‌పల్లిలో టీబీ ముక్త్ భారత్ శిబిరం

### 55 మందికి వైద్య పరీక్షలు
### టీబీ నిర్మూలనకు ముందడుగు
### మైలార్‌దేవ్‌పల్లిలో వైద్య శిబిరాన్ని సందర్శించిన డాక్టర్ పాపారావు

**మైలర్‌దేవ్‌పల్లి, 09 జూన్ (వార్త వేదిక సూర్య):**
టీబీ రహిత భారతదేశ నిర్మాణ లక్ష్యంతో దేశవ్యాప్తంగా చేపట్టిన 'టీబీ ముక్త్ భారత్ అభియాన్'లో భాగంగా, మైలార్‌దేవ్‌పల్లి యూపీహెచ్‌సీ రాజేంద్రనగర్ టీబీ యూనిట్ ఆధ్వర్యంలో ఒకరోజు ప్రత్యేక వైద్య శిబిరం నిర్వహించారు. ఈ శిబిరంలో టీబీని గుర్తించి నిర్ధారించడానికి స్పుటం శాంపిల్స్, ట్రూనాట్ టెస్టులు, ఎక్స్‌రే టెస్టులు వంటి వివిధ రకాల పరీక్షలు నిర్వహించారు. మొత్తం 55 మంది రోగులకు ఈ శిబిరంలో పరీక్షలు చేసినట్లు డాక్టర్ చేతన్ తెలిపారు. ఈ శిబిరాన్ని డాక్టర్ చేతన్ మరియు శ్రీనివాసులు పర్యవేక్షించారు. అదనపు డిఎం & హెచ్‌ఓ టీబీ నివారణ అధికారి డాక్టర్ పాపారావు ఈ క్యాంపును సందర్శించి, టీబీ అభినయ్ కార్యక్రమాన్ని పరిశీలించారు. ఈ



సందర్భంగా డిఎం & హెచ్‌ఓ టీబీ నివారణ అధికారి డాక్టర్ పాపారావు మాట్లాడుతూ...టీబీ పూర్తిగా నయమయ్యే వ్యాధి. ఈ వ్యాధి పట్ల ప్రజల్లో అవగాహన పెరగడం చాలా అవసరం. ప్రత్యేక శిబిరాల ద్వారా ముందుగానే గుర్తింపు, ఉచిత వైద్యం ద్వారా టీబీ నివారణ సాధ్యమే. ప్రతి ఒక్కరు ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలని,



కుటుంబ సభ్యుల ఆరోగ్యాన్ని కూడా పరిరక్షించాల్సిన బాధ్యత మన అందరిదీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ టీ బి కోఆర్డినేటర్ , రహీం ఎస్ టీ ఎల్ ఎస్ నరేశ్ కుమార్ ఎస్ టీ ఎస్ , చంద్రకళ సి ఒ , రోజ రాణి స్టాఫ్ నర్స్ , ఫార్మసిస్ట్, ఆశా వర్కర్ ఐసీటీసీ పద్మ, గీతాలు కౌన్సిలర్, ఆర్ బి టీ డాక్టర్ జాఫర్ తదితరులు పాల్గొన్నారు.

# కుల, మతాలను కించపరుస్తూ వ్యాపారమా?

### బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ప్రాంతీయ కార్యదర్శి వక్కలంక శ్రీనివాసరావు

**ఎల్ బి నగర్, జూన్ 09(వార్త వేదిక సూర్య):**
చట్టాలను ఉల్లంగించే వారి పట్ల కఠిన వైఖరితో వ్యవహరించాలని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య తెలంగాణ ప్రాంతీయ కార్యదర్శి వక్క లంక శ్రీనివాసరావు హెచ్చరించారు. సోమవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ కులాల పేరుతో కించపరిస్తే ఊరుకోమని ఆగ్రహ వ్యక్తం చేశారు. మంచు మోహన్ బాబు కుటుంబం బ్రాహ్మణ జాతిపై పగబట్టిందనే బాధ బ్రాహ్మణులలో నెలకొందని అన్నారు. గతంలో "దేనికైనా రెడీ" అనే సినిమాలో బ్రాహ్మణులను కించపరిచే సన్నివేశాలు చిత్రించడమే కాకుండా బ్రాహ్మణులపై భౌతిక దాడులకు పాల్పడిన సంఘటనలు తెలిసిందేనని సంబంధిత బ్రాహ్మణులను ఉస్మానియా ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందించిన సంఘటనలు జరిగాయన్నారు. తాజాగా కన్నప్ప అనే సినిమాలో పిలక, గిలక, అనే రెండు పాత్రలను రూపొందించి చిత్రించి బ్రాహ్మ ణులను కించపరిచారన్నారు. మంచు మోహన్ బాబు కుటుంబం చట్టాలను ఉల్లంఘించిందని "కన్నప్ప" సినిమాపై కోర్టులో కేసు ఉండగానే ప్రీ రిలీజ్ ఈవెంట్ నిర్వహించడం చట్టాలను ఉల్లంఘించడం కాదా అని ప్రశ్నించారు. ఇటీవల వృత్తిపరంగా బ్రాహ్మణులనే కాదు ఏ కులం వారినైనా కించపరిచే విధంగా సన్నివేశాలను చిత్రీకరించడం ఫ్యాషన్‌గా మారిందన్నారు. తక్షణమే మోహన్ బాబు కుటుంబం యావత్ మానవజాతికి క్షమాపణ చెప్పి "కన్నప్ప" సినిమాలో ఉన్న పిలక, గిలక, సన్నివేశాలను తొలగించాలని కోరారు. ఇందుకోసం న్యాయ పోరాటానికి సిద్ధమవుతున్నట్లు ఆయన పేర్కొన్నారు. మానవులుగా జన్మించిన మనం మానవత్వంతో వ్యవహరించాలని సమాజంలో కులాలు, మతాలు వేరైనా దేవుడు ఒక్కడే అనే నానుడిని మంచు కుటుంబం గుర్తుపెట్టుకుంటే మంచిదని అయన హితబోధ చేశారు.



# భాజపా ఆధ్వర్యంలో కార్యశాల - అభివృద్ధి, సంక్షేమం, యోగా దినోత్సవం పట్ల అవగాహన

**గండిపేట్, 09 జూన్ (వార్త వేదిక సూర్య):**
భారతీయ జనతా పార్టీ రాజేంద్రనగర్ డివిజన్ అధ్యక్షులు సందీప్ ముదిరాజ్ ఆధ్వర్యంలో ఉప్పరపల్లిలోని పీ ఆర్ ప్యాలెస్ ప్రాంగణంలో ఒక ప్రత్యేక కార్యశాల నిర్వహించారు. దేశ ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి 11 ఏళ్ల పాలనలో జరిగిన అభివృద్ధి కార్యక్రమాలు మరియు సంక్షేమ పథకాల వివరాలు ప్రజల్లోకి తీసుకెళ్లడం.

రాబోయే ఇంటర్నేషనల్ యోగ దేను పురస్కరించుకొని ప్రజల్లో యోగ పట్ల అవగాహన కల్పించడం. తల్లివందనం కార్యక్రమం కింద పచ్చదనం కోసం మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణ పట్ల బాధ్యతను పెంపొందించడం ఈ సందర్భంగా వారు ప్రధాని మోదీ పరిపాలనలో భారత్ సాధించిన ప్రగతిని ప్రశంసిస్తూ, బీజేపీ




ప్రభుత్వం తీసుకువచ్చిన సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే దిశగా కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా పాల్గొన్నవారు: డివిజన్ ప్రభారి ప్రభాకర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి వైస్ శ్రీధర్, మక్తల్ ప్రభారి బొక్క బాల్రెడ్డి, హరి కిషన్ జీ, సోల్కర్ రెడ్డి, వనితా రెడ్డి, మల్లేష్ చారి, విట్టల్, కీర్తి శీను, వెంకటేష్, బాలకృష్ణ, సురేందర్, శ్రీకాంత్ రెడ్డి, రాఘవేంద్ర చారి, రవి, పద్మావతి, సప్న రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహేష్ ముదిరాజ్, అశోక్ రెడ్డి, కవితా, సరిత రెడ్డి, శివకుమార్, ఇంద్రారెడ్డి, విజయ్ యాదవ్, రాజశేఖర్ రెడ్డి, పవన్, రమాకాంత్, యాదయ్య, పవన్ రాజ్, గణేష్, కర్ణాకర్ గౌడ్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# ఆదర్శ కాలనీలో అసంపూర్తిగా డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు

### - మత్తు మాఫియాలకు అడ్డాగా మారిన నిర్మాణ ప్రాంగణం!
### పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి అసాంఘిక శక్తులను అడ్డుకోవాలి


**మైలర్‌దేవ్‌పల్లి, 09 జూన్ (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని 156/1 సర్వే నంబర్‌లో ఆదర్శ కాలనీ ప్రాంతంలో గత తెరాస ప్రభుత్వ హయాంలో 330 డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లను మంజూరు చేశారు. అయితే, ఈ పథకంలో భాగంగా నిర్మాణం ప్రారంభమైన 120 ఇళ్ల పనులు అర్ధంతరంగా నిలిచిపోయాయి. ప్రహరీ గోడలు లేకుండా ఉండటంతో, ఈ నిర్మాణ ప్రదేశం గంజాయి ముఠాలకు సేఫ్ జోన్‌గా మారింది. గుర్తు తెలియని వ్యక్తులు ఇక్కడ గంజాయి దందా నిర్వహిస్తూ యువతను మత్తుకు బానిసలుగా మార్చుతున్నారు. ఈ ప్రాంతం చుట్టూ అసాంఘిక కార్యకలాపాలు విస్తరిస్తుండటంతో స్థానిక ప్రజలు భయాందోళనకు లోనవుతున్నారు. స్థానికులు ప్రభుత్వాన్ని కోరుతూ నిర్మాణం పూర్తి చేయకపోయినా, లోపలికి ఎవరూ వెళ్లలేకుండా ప్రహరీ నిర్మించి భద్రత కల్పించాలి. పోలీస్ శాఖ ప్రత్యేక చొరవతో నిఘా పెంచాలన్ని కోరుచున్నారు. అధూరైన ఇళ్ల నిర్మాణాన్ని తక్షణమే పూర్తి చేసి, ఇళ్ల కోసం ఎదురు చూస్తున్న పేదలకు ఇంటి కలను నెరవేర్చాలని, అలాగే ఈ ప్రాంతాన్ని మత్తు



దందా కేంద్రంగా మారకుండా కాపాడాలని. ప్రభుత్వంకు డిమాండ్ చేస్తున్నారు.

# స్పెషల్ డ్రైవ్‌లో భాగంగా సరూర్నగర్ చెరువులో గుర్రపు డెక్క తొలగింపు

**ఎల్ బి నగర్, జూన్ 09(వార్త వేదిక సూర్య):** సరూర్ నగర్ చెరువు పరిశుభ్రత ప్రతి ఒక్కరి బాధ్యతగా గుర్తించి చెత్త వేసే వారిపట్ల ఘటితంగా వ్యవహరించాలని జిహెచ్ఎంసి కాంగ్రెస్ పార్టీ ఫ్లోర్ లీడర్, లింగోజిగూడ డివిజన్ కార్పొరేటర్ ధర్పల్లి రాజశేఖర్ రెడ్డి అన్నారు. శానిటేషన్ స్పెషల్ డ్రైవ్ లో భాగంగా సరూర్నగర్, ఎల్బీనగర్ జోన్లకు సంబంధించిన ఎంటమాలజీ సిబ్బందితో మూడు రోజులపాటు చెరువులో వేసిన చెత్త గుర్రపు డెక్కను తొలగించనున్నట్లు తెలిపారు. చెరువు చుట్టుప్రక్కల చెత్తను వేయకుండా ఎవరికి వారు బాధ్యత తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా తపోవన్ కాలనీ, గ్రీన్ పార్క్ కాలనీ, సింగరేణి కాలనీ వాసులతో పాటు గ్రీన్ పార్క్ కాలనీ నుండి చెరువు వెంట వెళ్లే దారిలో ఎవరు వాకింగ్ ట్రాక్ వెంట చెత్తను వేయొద్దని కోరారు. చెత్తను వేయడం వల్ల ఆ ప్రాంతవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని ప్రతి ఒక్కరు గమనించాలని కోరారు. చేయి చేయి కలిపినప్పుడే ప్రాంతమంతా పరిశుభ్రంగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో ఏంటమలజీ ఎస్ ఈ మాధవరెడ్డి , సరూర్నగర్ ఏ ఈ రాంబాబు, ఎల్బీనగర్ ఏఈ మణి, సిబ్బంది అర్జున్, షాన్ ,యాదయ్య, శంకర్, అప్ప రుక్కయ్య తో పాటు 50 మంది ఎంటమాలజీ సిబ్బంది పాల్గొన్నారు.



# కార్తీక్ రెడ్డి చేతుల మీదుగా ప్రగతి కాలనీలో కంచి హౌస్ పట్టు వస్త్రాలయం ప్రారంభం

**మైలర్‌దేవ్‌పల్లి, 09 జూన్ (వార్త వేదిక సూర్య):**
రాజేంద్రనగర్ సర్కిల్ మైలార్‌దేవ్‌పల్లి డివిజన్ పరిధిలోని ప్రగతి కాలనీలో యువ నాయకుడు రాజేంద్రనగర్ నియోజకవర్గం భారతీయ రాష్ట్ర సమితి ఇంచార్జ్ పి. కార్తీక్ రెడ్డి 'కంచి హౌస్ నూతన పట్టు వస్త్రాలయం'ను లాంఛనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా కార్తీక్ రెడ్డి మాట్లాడుతూ, మహిళలు సుదూర ప్రాంతాలకు వెళ్ళనవసరం లేకుండా, సరసమైన ధరలకు మరియు హోల్‌సేల్ ధరలలో నాణ్యమైన పట్టు వస్త్రాలను అందించాలనే లక్ష్యంతో ఈ వస్త్రాలయాన్ని ఏర్పాటు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్తీక్ రెడ్డి యువతను ఉద్దేశించి మాట్లాడుతూ... విద్యతో పాటు వ్యాపార రంగంలో కూడా యువత రాణించాలని ఆకాంక్షించారు. నిర్వాహకులు సాయి ప్రదీప్‌ను అభినందించారు. . ఈ వస్త్రాలయం ప్రగతి కాలనీ ప్రజలకు, ముఖ్యంగా మహిళలకు అందుబాటులో ఉండే విధంగా నాణ్యమైన వస్త్రాలను అందిస్తుందని కార్తీక్ రెడ్డి ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మైలార్ దేవ్ పల్లి డివిజన్ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు ఎస్ వెంకటేష్ కుర్మ సీనియర్ నాయకులు రాము యాదవ్ డివిజన్ యువజన అధ్యక్షులు అకేం



రఘు యాదవ్ ఉస్కెమూరి నిరంజన్ నేత , మైసిరెడ్డి, కొంపల్లి జగదీష్ నేత, యాదగిరి భాస్కర్ నేత, భూదేవి ఏర్వ సరిత ఏర్వ మహేష్ నేత, సునీల్, మల్లేష్ నేత జి రాజు అరుణ్ ముదిరాజ్ సురేష్ రాజు మల్లేష్ బొంబాయి రవి తదితరులు పాల్గొన్నారు

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY



# ఆధ్యాత్మికతతోనే ప్రశాంతత

## భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్



**భూదాన్ పోచంపల్లి, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** ఆధ్యాత్మికత తోనే మానసిక ప్రశాంతత లభిస్తుందని భువనగిరి పార్లమెంట్ బి ఆర్ ఎస్ పార్టీ ఇంచార్జ్ క్యామ మల్లేష్ యాదవ్ అన్నారు. సోమవారం భూదాన్ పోచంపల్లి మండలం ఇంద్రియాల గ్రామంలో శ్రీకృష్ణ యాదవ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ భ్రమరాంబిక సమేత మల్లికార్జున సహిత శివలింగ, రేణుక ఎల్లమ్మ, నందీశ్వర,ధ్వజస్తంభ ప్రతిష్ట, కల్యాణ మహోత్సవం కార్యక్రమాలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఆలయాన్ని సందర్శించి ఆయన ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర షీప్స్ గోట్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ దూదిమెట్ల బాలరాజ్ ,మాజీ ఎంపీపీ మాడుగుల ప్రభాకర్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కోట పుష్పలత మల్లారెడ్డి , మాజీ వైస్ ఎంపీపీ పాక వెంకటేష్ యాదవ్, పిఎసిఎస్ చైర్మన్ కందాల భూపాల్ రెడ్డి ,బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు పాటి సుధాకర్ రెడ్డి , గ్రామ మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి, నాయకులు బత్తుల శ్రీశైలం గౌడ్, ఈశ్వరమ్మ , పావిరాల మహేందర్, పావిరాల శ్రీశైలం,మల్లేష్, కనమోని దానయ్య , యాదవ్ సంగం ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.






# రైతులు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలి

**- మండల తాసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** భూ సమస్యల పరిష్కారం కోసం భూభారతి రెవెన్యూ సదస్సులను రైతులు సద్వి నియోగం చేసుకోవాలని మండల తాసిల్దార్ పి. శ్రీనివాస్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని కనుముకుల, అలీ నగర్ గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించారు. కనుముకుల లో రైతుల నుండి తొమ్మిది దరఖాస్తులు వచ్చాయని తెలిపారు . ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ నాగేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు పాక మల్లేష్ యాదవ్, ఆర్.ఐలు గుత్తా వెంకటరెడ్డి , సత్యనారాయణ రెడ్డి , సర్వేయర్ సాయి, నాయకులు కోట మల్లారెడ్డి , పాక నరసింహ , పాక జంగయ్య, చుక్క నరసింహ, ఇస్త్రారి, తదితరులు పాల్గొన్నారు.

# వంట కార్మికుల పెండింగ్ బిల్లులు, వేతనాలు వెంటనే విడుదల చేయాలి

**- ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్**

**భువనగిరి,జూన్ 09 (వార్త వేదిక సూర్య):**
మధ్యాహ్న భోజన పాఠశాల వంట కార్మికుల పెండింగ్ బిల్లులు మరియు వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు.

సోమవారం రోజున వంట కార్మికుల సమస్యలు పరిష్కరించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా నిరసన తెలిపి జిల్లా కలెక్టర్ హనుమంతరావు మరియు అదనపు కలెక్టర్ భాస్కర్ రావు గారికి వినతి పత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా ఇమ్రాన్ మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభానికి రెండు రోజులే ఉంది, కానీ వంట కార్మికులకు గత సంవత్సరం వంట బిల్లులు, వేతనాలు, కోడి గుడ్ల బిల్లులు పెండింగ్ లోనే ఉన్నాయి మరి ఇప్పుడు వంటలు ఎలా చేయాలో అధికారులు ఆలోచన చేయాలని కోరారు, అలాగే 2023 అక్టోబరు నెల నుండి అల్పాహారం బిల్లులు కూడా పెండింగ్ లోనే ఉన్నాయి అన్నారు దానితో పాటు రాగి జావ తయారు చేయడానికి గ్యాస్ సిలిండర్ల ఖర్చు చాలా అవుతుంది ఎలాంటి పారితోషికం లేకుండా తయారు చేయడం ఇబ్బంది కనుక రాగి జావ కు ప్రతీ విద్యార్థికి రూ,,2/- చెల్లించాలని డిమాండ్ చేశారు అలాగే కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీ మేరకు రూ 10 వేల వేతనం వెంటనే చెల్లించాలని డిమాండ్ పెండింగ్ బిల్లులు వేతనాలు కోడి గుడ్ల



బిల్లులు అన్నీ పాఠశాలలు ప్రారంభానికి ముందే చెల్లించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యవర్గ సభ్యులు సామలశోభన్ బాబు, మధ్యాహ్న భోజన పథకం వర్కర్స్




యూని యన్ అధ్యక్షులు బాగుల వసంత, జిల్లా ప్రధాన కార్యదర్శి ముంతాజ్ బేగం, నాయకులు అనసూర్య, పారిజాత, స్వేత, పూర్ణమా, రమ, లక్ష్మమ్మ, రమ, వరలక్ష్మి, రత్న, జాన్సీ, రూప, మున్ని, లక్ష్మి, రేణుక, వెంకటమ్మ, పారిజాత, పుష్ప, గంగమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కారానికే భూభారతి: తహశీల్దార్

**మోత్కూరు, జూన్ 09 (వార్త వేదిక సూర్య):**
భూ సమస్యలు పరిష్కరించడానికే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహిస్తుందని తహశీల్దార్ పి.జ్యోతి. అన్నారు. సోమవారం నాడు మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో భూభారతి రెవెన్యూ సదస్సును నిర్వహించారు. భూ సమస్యలపై రైతులు ఏలాంటి సమస్యలను ఉన్నా దళారును ఆశ్రయించకుండా తమను నేరుగా సంప్రదించవచ్చని పేర్కొన్నారు.



సోమవారం నాడు 105 ధరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ఎం. ఉపేందర్, సీనియర్ అసిస్టెంట్ ఇంద్ర కుమార్, సర్వేయర్ ఖజా అహ్మద్, ఆర్. ఐ.లు. సుమన్, శ్రీనివాస్, రికార్డు అసిస్టెంట్లు దాసరి వీరన్న, రెవెన్యూ సిబ్బంది బుంగ చరణ్ , స్వామి, నర్సింహ్మా తదితరులు పాల్గోన్నారు.

# కోతుల దాడిలో వ్యక్తికి తీవ్ర గాయాలు

**- మోత్కూరు మండలం పాలడుగులో ఘటన**

**మోత్కూరు, జూన్ 09 (వార్త వేదిక సూర్య):**
కోతుల దాడిలో ఓ వ్యక్తికి త్రీవంగా గాయపడిన ఘటన మోత్కూరు మండలం పాలడుగు గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్తులు, బాధితుడు వివరాల ప్రకారం పాలడుగు గ్రామంలో కొంపల్లి బిక్ష మయ్య ( 75) తన ఇంటి ఆవరణంలో సోమవారం నాడు తన ఇంటి ముందు పనులు చేసుకుంటుండగా ఒక్కసారిగా పెద్ద సంఖ్యలో కోతులు గుంపుగా రావడంతో కోతులను తరిమే ప్రయత్నంలో బిక్షమయ్య పై కోతులు దాడి చేసి తెగబడ్డాయి. ఈ క్రమంలో భిక్షమయ్యకు ప్రధానంగా రెండు కాళ్లపై కోతులు దాడి చేసి గాయ పర్చడంతో అధిక రక్తంతో అల్లాడిపోతున్న వృద్దుడు గట్టిగా అరవడంతో కుటుంబ సభ్యులు అక్కడి చేరుకొని కోతులను తరిమి బిక్షమయ్యను మోత్కూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించారు. అక్కడ వృద్ధుడిని పర్యవేక్షించిన డాక్టర్ హేమంత్ కుమార్ ప్రధమ చికిత్స చేసి, తదుపరి మెరుగైన చికిత్స కోసం నల్లగొండ జిల్లా కేంద్ర ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్స్ చేశారు . పాలడుగు"లో కోతులు రోజురోజుకి పెరిగిపోతున్నాయని, వృద్ధులను ,చిన్నారులను తరచుగా కరుస్తూ.. ఇళ్లలో సామాన్లలను ఎత్తుకెళ్తున్నాయని ఆ గ్రామ ప్రజలు ఆవేదన చేస్తున్నారు. ఈ కోతులను ప్రజా ప్రతినిధులు, అధికారులు అరికట్టే విధంగా చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.



# వాకిటి శ్రీహరికి మంత్రివర్గంలో స్థానం కల్పించడం పట్ల హర్షం : వీరన్న

**మోత్కూరు, జూన్ 09 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ రాష్ట్ర మంత్రివర్గంలో ముదిరాజు సామాజిక వర్గానికి చెందిన మక్తల్ శాసనసభ్యులు వాకిటి శ్రీహరి ని మంత్రివర్గంలో అవకాశం కల్పించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ముదిరాజ్ మేపా ఎంప్లాయిస్, ఆండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దాసరి వీరన్న హర్షం వ్యక్తం చేశారు.

సోమవారం నాడు ఆయన మోత్కూరులో విలేకరులతో మాట్లాడుతూ శ్రీహరి కాంగ్రెస్ పార్టీలో అంచలంచెలుగా



ఎదిగారని, ఆయన సేవలను గుర్తించి మంత్రి పదవి అవకాశం కల్పించడం ఆ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు తెలిపారు.తెలంగాణ రాష్ట్ర జనాభాలో అత్యధికంగా ముదిరాజులు ఉన్నారని.. వెనుకబడిన ముదిరాజుల కులానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గుర్తించడం హర్షించదగ్గ విషయమన్నారు. శ్రీహరి మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని వీరన్న ఆకాంక్షించారు. ఈ సమావేశంలో ఆయన వెంట మాదాసు నర్సింహ్మా, , దాసరి అర్వపల్లి వెంకన్న హన్మంత్ , బలరాం తదితరులు పాల్గోన్నారు.

# పిసిసి అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డికి జన్మదినశుభాకాంక్షలు తెలిపిన రాజు



**మోత్కూరు, జూన్ 09 (వార్త వేదిక సూర్య):**
తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి సామ రామ్మోహన్ రెడ్డి జన్మ దినం సందర్భంగా మోత్కూరు మండలం పాటిమట్ల గ్రామానికి చెందిన రాష్ట్ర యువజన కాంగ్రెస్ నాయకులు చిరుమర్తి రాజు హైదరాబాద్‌లో కలిసి పుష్పగుచ్ఛం అందించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం చేపట్టాలి


**- మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి**

**భూదాన్ పోచంపల్లి, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** ప్రభుత్వ నిబంధనల మేరకు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలు చేపట్టాలని మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి అన్నారు. సోమవారం పట్టణ కేంద్రంలోని 13 వ వార్డు హనుమాన్ వాడలో భూమి పూజ చేసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మున్సిపల్ లో 203 ఇందిరమ్మ ఇండ్లు మంజూరయ్యాయని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇంటి నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తుందని, 600 చదరపు అడుగులు ( ఎస్ ఎఫ్ టి ) లోపు ఇంటి నిర్మాణం చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో హౌసింగ్ ఏఈ మేఘన , వార్డ్ ఆఫీసర్ తడక గీత , తదితరులు పాల్గొన్నారు.



# శ్రీరామలింగేశ్వర స్వామి ఆలయంలో మహా అన్నదానం

**మోత్కూరు, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** గత రెండేళ్ల నుంచి స్థానిక శ్రీ రామలింగేశ్వర స్వామి ఆలయంలో ప్రతి సోమవారం జరుగుతున్న అన్నదానంలో భాగంగా సోమవారం నాడు సింగిల్ విండో చైర్మన్ పేలపూడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో మహా అన్నదాన ప్రసాదం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షులు గుండగోని రామచంద్రు గౌడ్, ఆలయ కమిటీ సభ్యులు బయ్యని రాజు , దేవినేని అరవింద రాయుడు, పట్టారి అంజయ్య, ఉయ్యాల అంజయ్య, బుర్ర కృష్ణ, జంజూరి బిక్షపతి, కోల శ్రీను మందుల సురేష్, గుండు శ్రీను నేత, వంగాల బాబు, నర్సింహ్మా రెడ్డి,, కోల దినేష్, అన్నెపు నర్సింహ్మా,, పట్టూరి శివ, గోడిసెల శ్రీను, బద్దిశెట్టి సంతోష్ తదితరులు పాల్గోన్నారు.



**దేవరకొండ, జూన్ 09 (వార్త వేదిక సూర్య):**

**గుడ్ ఈవెనింగ్ టు ఆల్ సోమవారం రోజున నల్లగొండ జిల్లా ఎస్పీ ఆదేశాల ఆధ్వర్యంలో మల్లేపల్లి మండలం పెండ్లిపాక ఎక్స్ రోడ్ వద్ద రోడ్డు భద్రత,రూల్స్, ఆల్కహాల్ ,మత్తు మందు నిషేధిత విషయాలపై జిల్లా డి టి ఆర్ బి బృందం వారిచే అవగాహన సదస్సు నిర్వహించి సూచనలు చేయటం జరిగింది కార్యక్రమం లో స్టార్ ఇంచార్జ్ హెచ్ సి రాజు కొండమల్లేపల్లి ఎస్సై రమేష్ కార్యక్రమంలో హాజరు కావడం జరిగినది.**





## బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు

# కొప్పుల హరిదీప్ రెడ్డి ఆర్థిక సాయం

**ఆత్మకూరు (ఎం), జూన్ 09 (వార్త వేదిక సూర్య):**
యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండల కేంద్రంలో మృతి చెందిన జిల్లాల లచ్చిరెడ్డి,యాస యాది రెడ్డి, చెందిన కుటుంబాలకు కెవిచ్ఆర్ ఫౌండేషన్ అధినేత, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కొప్పుల హరిదీప్ రెడ్డి 10000 రూపాయలు 5000 రూపాయలు చొప్పున ఆర్థిక సాయం చేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్, ఆత్మకూరు తాజా మాజీ ఎంపీటీసీ యాస కవిత ఇంద్రారెడ్డి, నాయకులు మహిళ మండల పార్టీ అధ్యక్షురాలు సోలిపురం కరుణ,కోరే బిక్షపతి మజ్జిగ, రాంబాబు, కొండపల్లి అబ్బ సాయిలు, నాతి స్వామి, లోడి మధు, పాశం అశోక్ రెడ్డి, యాస రామచంద్రారెడ్డి, మోహన్ రెడ్డి ,ఎలిమినేటి వెంకటయ్య, బుచ్చిరెడ్డి యాస, చందు గట్టు, విశాల్,పంజాల రాజు, లోడి ప్రదీప్ తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారి దేవస్థానం, యాదగిరిగుట్ట


**తేదీ : 09/05/2025,శనివారం**

### శ్రీస్వామి వారి ఆదాయము రూ: 30,29,916/-

**శ్రీ స్వామి వారికి 1800 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు.**

| | | |
|---|---|---|
| కళ్యాణ కట్ట | - | 90,000/- |
| ప్రధాన బుకింగ్ | - | 1,50,000/- |
| కైంకర్యములు | - | 2001/- |
| సుప్రభాతం. | - | 8000/- |
| బ్రేక్ దర్శనం. | - | 92,400/- |
| వ్రతాలు | - | 1,11,200/- |
| వాహన పూజలు | - | 7,300/- |
| VIP దర్శనం | - | 3,00,000/- |
| ప్రచారశాఖ | - | 28,200/- |
| పాతగుట్ట | - | 27,040/- |
| కొండపైకి వాహన ప్రవేశం | - | 3,20,000/- |
| యాదఋషి నిలయం | - | 1,22,554/- |
| సువర్ణ పుష్పార్చన | - | 47,948/- |
| శివాలయం | - | 12,600/- |
| శాశ్వత పూజలు. | - | 17,500/- |
| పుష్కరిణి | - | 400/- |
| ప్రసాదవిక్రయం | - | 12,01,560/- |
| లాకర్స్ | - | 400/- |
| అన్నదానం | - | 20,697/- |
| విమాన గోపురం | - | ---- |
| లీజెస్ | - | 4,65,116/- |
| ఇతరములు | - | 5000/- |






# మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్

**మహేశ్వరం, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** వికసిత్ కృషి సంకల్ప అభియాన్‌లో భాగంగా మహేశ్వరం నియోజకవర్గంలో పర్యటించిన కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శివరాజ్ సింగ్ చౌహాన్,మహేశ్వరం నియోజకవర్గం మహేశ్వరం మండల్ లోని మన్సాన్ పల్లి మరియు రామచంద్రగూడ గ్రామాలలో వికసిత్ కృషి సంకల్ప అభియాన్ లో భాగంగా వ్యవసాయ క్షేత్రాలను పరిశీలించడానికి మరియు స్థానిక రైతులతో సంభాషించడానికి కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రివర్యులు శివరాజ్ సింగ్ చౌహాన్, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, తో కలిసి పర్యటించారు.

ఈ కార్యక్రమంలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి, రంగారెడ్డి రూరల్ జిల్లా బిజెపి అధ్యక్షుడు పంతంగి రాజ్ భూపాల్ గౌడ్,బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మహేశ్వరం నియోజకవర్గం ఇంచార్జ్ అందెల శ్రీరాములు, మాజీ జిల్లా



అధ్యక్షులు బొక్కా నరసింహారెడ్డి, జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, పార్లమెంట్ కో– కన్వీనర్ అనంతయ్య



గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్ తదితరులు పాల్గొన్నారు.

# మహ్మాద్‌గూడ UPHC ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో పాల్గొన్న కార్పొరేటర్ డా.హేమ సామల

**సికింద్రాబాద్, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** మహ్మాద్ గూడ UPHC ఆధ్వర్యంలో నిర్వహించిన వైద్య శిబిరంలో కార్పొరేటర్ డాక్టర్ హేమ సామల ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ఉచిత వైద్య శిబిరంలో ట్యూబర్కులోసిస్ గుర్తింపు పరీక్షలు,బీపీ, బ్లడ్ షుగర్, పల్స్ ఆక్సిమీటర్ పరీక్షలు, పోషకాహారంపై వైద్యుల కౌన్సిలింగ్, నిర్వహించారు. మరియు అవసరమైన మందుల పంపిణీ చేశారు ఈ సందర్భంగా కార్పొరేటర్ డాక్టర్ సామల హేమ గారు మాట్లాడుతూ UPHC వారు ఉచిత శిబిరాన్ని ఏర్పాటు చేయడం ప్రజలకు అవగాహన కల్పించడం అభినందించాల్సిన విషయం అని అన్నారు.ఆరోగ్య సేవలను ప్రతి ఒక్కరి దాకా తీసుకెళ్లడం. ఈ కార్యక్రమం ద్వారా ఆరోగ్యపరమైన జాగ్రత్తలు, ముందు జాగ్రత్త చర్యలు ఎంత ముఖ్యమో ప్రజలకు అవగాహన కల్పించినట్లు ఆమె తెలిపారు ఈ కార్యక్రమంలో మహ్మాద్ గూడ UPHC% మెడికల్ ఆఫీసర్ డాక్టర్ ఎలిజబెత్, బిఆర్ఎస్ నాయకులు పింకీ, సంగీత, ANMs, ASHA కార్యకర్తలు, మరియు కమ్యూనిటీ హెల్త్ వాలంటీర్లు పాల్గొన్నారు.





# చెట్లను నాటుదాం - పర్యావరణంను కాపాడుదాం

**మోత్కూరు, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** దేశంలో ప్రతి ఒక్కరూ చెట్లను నాటి పర్యావరణ"ను కాపాడుదామని భా.జ.పా. మండల ఉపాధ్యక్షులు రాధారపు మల్లేశం అన్నారు. జూన్ 5న అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం అని పురస్కరించుకొని భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పేరిట ప్రతి ఒక్కరు ఒక మొక్క నాటాలని పిలుపు మేరకు సోమవారం నాడు మోత్కూరు మండలం పనకబండ గ్రామంలో బూత్ నెంబర్ 21 లో స్థానిక మహిళలతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో భా.జ.పా మండల కార్యదర్శి బత్తిని సతీష్, గ్రామ శాఖ అధ్యక్షులు నల్లపోగుల వెంకటేష్, స్థానికులు నిలిగొండ జయమ్మ, రాధారపు మణి, పైళ్ళ సోమేశ్, నిలిగొండ అంజయ్య, పరశురాములు, నల్లమాల అండాలు, వంగ పద్మ, బత్తిని అండాలు తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై సమీక్ష సమావేశం

**మోత్కూరు, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలపై 600 చదరపు గజాల లోపు లబ్ధిదారులు కట్టే విధంగా చర్యలు తీసుకోవాలని మున్సిపల్ కమీషనర్ కే.సతీష్ కుమార్ వాడి




అధికారులకు సూచించారు. సోమవారం నాడు మున్సిపల్ కార్యాలయంలో వార్డు అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో మున్సిపల్ మేనేజర్ ప్రభాకర్, ఏ.ఈ . సాగర్, ఎన్విరాన్మెంటల్ ఇంజనీర్ శ్రవణ్ కుమార్ వార్డు అధికారులు పాల్గొన్నారు.

# మధుయాష్కీ గౌడ్‌కి వినతుల వెల్లువ

### సమస్యలు పరిష్కరించాలని కోరిన కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు


### అప్పటికప్పుడే అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించిన మధుయాష్కీ

**ఎల్ బి నగర్, జూన్ 09(వార్త వేదిక సూర్య):** టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్, మాజీ పార్లమెంట్ సభ్యులు మధుయాష్కీ గౌడ్ కి పలు కాలనీలో నుంచి వినతుల వెల్లువ వచ్చింది. హయత్ నగర్ టీ– నగర్ కాలనీలోని వారి నివాసానికి సోమవారం భారీగా పలు కాలనీ సంక్షేమ సంఘాల ప్రతినిధులు వచ్చి కలిశారు. వారి కాలనీలలో నెలకొన్న సమస్యలను వివరించి పరిష్కరించాలని కోరారు. డ్రైనేజీ, రోడ్లు, మంచినీటి సమస్యలను వివరించారు. స్పందించిన మధుయాష్కి గౌడ్ కాలనీలవారీగా సమస్యలపై ఒక్కొక్కటిగా అధికారులతో మాట్లాడి పరిష్కరించాలని సూచించారు. కొన్ని సమస్యలను అక్కడికక్కడే పరిష్కరించారు. కర్మన్ ఘాట్ హనుమాన్ దేవాలయ నూతన చైర్మన్గా ఎన్నికైన ఈదులకంటి సత్యనారాయణ రెడ్డి, ధర్మకర్తలతో కలిసి మధుయాష్కీ గారిని మర్యాదపూర్వకంగా కలిసి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆయ నను మధుయాష్కీగౌడ్ సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో హస్తినాపురం కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్, మాజీ కార్పొరేటర్ వజీర్ ప్రకాష్ గౌడ్, డివిజన్ల అధ్యక్షులు చెన్నగోని రవీందర్ గౌడ్, వేణుగోపాల్ యాదవ్, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు పాశం అశోక్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ తదితరులు కలిశారు.

# ఇందిరమ్మ ఇండ్లకు భూమి పూజ

### పాల్గొన్న మాజీ జడ్పీటీసీ,ఎంపీటీసీ సభ్యులు

**ఆత్మకూరు (ఎం), జూన్ 09 (వార్త వేదిక సూర్య):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్దిదారులైన జినుకల శ్రీలత,మేడి సింధూజ,నాయిని వెంకమ్మ వారి ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి సభ్యులు కొడిత్యాల నరేందర్ గుప్తా పాల్గొన్నారు. ఈ



కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి, ఇందిరమ్మ కమిటీ మెంబర్స్ వస్తుపుల ఎల్లయ్య, ఏలూరు సుదర్శన్, గ్రామ పంచాయితీ కార్యదర్శి ఇంజ నరేష్,కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నల్లారెడ్డి,బీఆర్ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు సామ నరేందర్ రెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల మహిళ ఉపాధ్యక్షురాలు కొడిత్యాల పద్మ గుప్తా,జినుకల నర్సింహ్మ,మేడి శ్రీనివాస్,అండెం రాంరెడ్డి, జి. నవీన్, బ్రహ్మాచారి ఇందిరమ్మ ఇళ్ళ లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

# లక్ష్మీగూడా ఘటనపై పోలీస్ స్టేషన్లో వినతి

### రాజభూపాల్ గౌడ్, నియోజకవర్గ ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్‌దేవ్‌పల్లి, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** ఆదివారం రాత్రి లక్ష్మీగూడా ప్రాంతంలో చోటుచేసుకున్న కళేబరాల ట్రాన్స్‌పోర్ట్ ఘటనపై చర్చించేందుకు రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు రాజ భూపాల్ గౌడ్ , నియోజకవర్గ ప్రముఖ నాయకులు కలిసి మైలార్దేవ్‌పల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా సీఐ ని కలిసి సంఘటనకు సంబంధించిన వివరాలు అడిగి తెలుసుకున్నారు. నిన్న రాత్రి జరిగిన సంఘటనపై సమగ్ర విచారణ జరిపించాలని వారు కోరారు. అమాయక యువకులను అరెస్టు చేయకుండా, ఈ ఘటనకు సంబంధం లేని వారిని ఇబ్బంది పెట్టకుండా చూడాలని పోలీసులు మరియు అధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.ఈ ఘటన నేపథ్యంలో స్థానికులు, తల్లిదండ్రుల్లో భయాందోళనలు నెలకొన్నాయని, వారికి భరోసా కల్పించే విధంగా



చర్యలు తీసుకోవాలని కూడా సూచించారు.



# తెలంగాణ మంత్రిగా ప్రమాణం చేసిన వాకిటి శ్రీహరి ముదిరాజ్‌కు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ శుభాకాంక్షలు

**మైలర్‌దేవ్‌పల్లి, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి ముదిరాజ్‌ను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ఆయన నివాసంలో కలుసుకుని శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ సందర్భంగా ప్రకాష్ గౌడ్, కొత్త బాధ్యతల్లో శ్రీహరి ముదిరాజ్ విజయవంతంగా ముందుకు సాగాలని ఆకాంక్షించారు.

ఈ సందర్భంగా వాకిటి శ్రీహరి ముదిరాజ్ మాట్లాడుతూ... సర్పంచ్ నుంచి 30 ఏండ్ల నుంచి ఈ స్థాయికి చేరుకున్నానని అదే విదంగా ఎమ్మెల్యేగా మొదటిసారి గెలిచిన తనకు ఇచ్చిన గొప్ప వరంగా భావిస్తున్నానని అన్నారు.

# రేణుక ఎల్లమ్మ తల్లి కళ్యాణ మహొత్సవ కరపత్ర ఆవిష్కరణ

**భూదాన్ పోచంపల్లి, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** మండలంలోని ఇంద్రియాల గ్రామం మో ్రివానికుంట తండాలో శ్రీ రేణుక ఎల్లమ్మ తల్లి దేవాలయంలో సోమవారం ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈనెల 10న నిర్వహించే కళ్యాణ మహొత్సవ కరపత్రాన్ని ఆవిష్కరించారు .గ్రామ మాజీ సర్పంచ్ బండి కృష్ణ గౌడ్, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ నోముల మాధవరెడ్డి లను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ చైర్మన్ ధీరావత్ వెంకటేష్ నాయక్ , వైస్ చైర్మన్లు ఇస్లావత్ రాజు, బర్మావత్ శ్రీకాంత్, ప్రధాన కార్యదర్శి గగులోతు మహిపాల్, కోశాధికారి కేతావత్ వీరయ్య , సహాయ కార్యదర్శి ధరావత్ ప్రవీణ్, డైరెక్టర్లు ధీరావత్ పరమేష్, గుగులోతు దేవ, ధరావత్ రవి, ధరావత్ వెంకటేష్, ధీరావత్ మహేందర్ తదితరులు పాల్గొన్నారు.



# మాదకద్రవ్యాలు సరఫరా చేస్తున్న వ్యక్తి అరెస్ట్

**ఎల్ బి నగర్, జూన్ 09(వార్త వేదిక సూర్య):**



మాదకద్రవ్యాలు కొనుగోలు చేసి విక్రయించడానికి ప్రయత్నిస్తున్న వ్యక్తిని ఎల్బీనగర్ ఎస్ఓటి పోలీసులు, ఎల్బీనగర్ పోలీసులు జాయింట్ ఆపరేషన్ చేసి అరెస్టు చేశారు. సీఐ వినోద్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం హయత్ నగర్ ఆనంద్ నగర్ కాలనీలో నివసించే మహమ్మద్ ఖాసిముద్దీన్ రియల్ ఎస్టేట్ ఏజెంట్ గా పనిచేస్తుంటాడు. ఈక్రమంలో బెంగళూరుకు చెందిన సౌరాయ్ సంతోష్ వద్ద నుండి 17 గ్రాముల ఎండిఎంఏ మత్తు పదార్థాలను కొనుగోలు చేశాడు. విశ్వసనీయ సమాచారం మేరకు నిందితుడిని సరూర్నగర్ ఇండోర్ స్టేడియం సమీపంలోని ప్రభుత్వ పెట్రోల్ బంకు వద్ద సోమవారం అరెస్టు చేశారు. సౌరాయ్ సంతోష్ పరారీలో ఉన్నాడు. కేసు నమోదు చేసి విచారిస్తున్నట్లు ఆయన తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన పత్రాల పంపిణీ

**నల్లగొండ, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** మిర్యాలగూడ పట్టణంలోని జూనియర్ కళాశాల ప్రాంగణంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు మంజూరైన పత్రాల పంపిణీ కార్యక్రమానికి తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి హాజరై, లబ్ధిదారులకు పత్రాలు అందజేసారు, ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ , గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. ఇండ్లు లేని నిరుపేదలకు ఇండ్లు కట్టించే విధంగా




తెలంగాణ ప్రభుత్వం పనిచేస్తుంది. ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టారు. గత ప్రభుత్వ హయాంలో పది సంవత్సరాలు ప్రజలు డబుల్ బెడ్ రూమ్ వస్తుందని ఆశభవంతో జీవించారు. మంజూరు అయిన పత్రాలు అందుకునే వారి లబ్ధిదారుల ముఖంలో ఆనందాన్ని చూస్తే నాకు చాలా సంతోషంగా ఉంది. పేద ప్రజల అభ్యున్నతే ధ్యేయంగా నేటి ప్రభుత్వం పనిచేస్తుంది. లబ్ధిదారులు అందరికి న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉంది. ఆందోళన చెందాల్సిన అవసరం ఎవరికి లేదు.ఈ కార్యక్రమం లో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి , ఉత్తమ్ కుమార్ రెడ్డి , కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి , ఎమ్మెల్యేలు బి లక్ష్మారెడ్డి, వేముల విరేశం , ఎమ్మెల్సీ శంకర్ నాయక్ , జిల్లా కలెక్టర్, సబ్ కలెక్టర్ పాల్గొన్నారు.













## నూతన వధూవరులను ఆశీర్వదించిన టీపిసిసి సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి

**దేవరకొండ, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** కొండమల్లెపల్లి మండలం,, గుడితండా గ్రామానికి చెందిన మత్స్య సహకార సంఘం చైర్మెన్ శక్రు నాయక్ కుమార్తె సరస్వతి & అశోక్ వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొని, నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేసిన పిపిసిసి సభ్యులు డాక్టర్ దూదిపాల వేణుధర్ రెడ్డి వారితో మాజీ ఎంపీపీ మేకల శ్రీనివాస్ , మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు మండల కాంగ్రెస్ పార్టీ పాక అనిల్ , శోభన్ బాబు, లక్కు నాయక్, బాలునాయక్, రాందాస్ నాయక్, రాజు నాయక్, డీలర్ బాలు,మాజీ సర్పంచ్ మధు నాయక్, లు మరియు మాజీ సర్పంచ్ లు మాజీ ఎంపీటీసీ లు మాజీ వార్డు నెంబర్ లు వారితో ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన బిఆర్ఎస్ నాయకులు వద్త్య రమేష్ నాయక్

**దేవరకొండ, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం కొండ మల్లె పల్లి మండలం పెండ్లి పాకాల గుడి తండాలో వివాహ కార్యక్రమంలో హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వద్త్య



రమేష్ నాయక్.. ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పెండ్లి పాకాల మాజీ ఎంపీటీసీ నేనావత్ శంకర్ నాయక్ తావు శక్రు బావోజీ మాన్య నాయక్ పిఎసిఎస్ కొండ మల్లేపల్లి డైరెక్టర్ అమర్ సింగ్. బాలు శ్రీను. పంతు తదితరులు పాల్గొన్నారు

## రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి

**-మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి**

**దేవరకొండ, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కొండ మల్లేపల్లి మండల మాజీ ఎంపీపీ దూదిపాల రేఖా శ్రీధర్ రెడ్డి పేర్కొన్నారు. కొండ మల్లేపల్లి మండల పరిధిలోని కోల్ ముంతల్ పహాడ్




గ్రామంలో సోమవారం నిర్వహించిన భూ భారతి రెవెన్యూ సదస్సును పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూభారతి చట్టం ద్వారా గ్రామాల్లో నెలకొన్న భూ సమస్యలు పరిష్కారమవుతాయన్నారు

## నూతన వధూవరులను ఆశీర్వదించిన మాల మహానాడు నాయకులు

**దేవరకొండ, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** దేవరకొండ నియోజకవర్గం గుండ్లపల్లి (డిండి) మండలం సోమవారం నాడు నిజాం నగర్ గ్రామానికి చెందిన లక్మల్ల మణెమ్మ - కీర్తిశేషులు భగవంతు దంపతుల కుమారుడు ప్రభు కుమార్- గ్రేసి వివాహం




దేవరకొండ పట్టణంలోని సాయి రమ్య ఫంక్షన్ హాల్ లో జరిగిన వివాహ మహోత్సవ వేడుకల్లో పాల్గొన్న మాల మహానాడు రాష్ట్ర నాయకులు బహుజన మేధావి ప్రభుత్వ డిగ్రీ కళాశాల రిటైర్డ్ ప్రిన్సిపల్ డాక్టర్ యేకుల రాజారావు, మాల మహానాడు దేవరకొండ నియోజకవర్గం అధ్యక్షులు బోయిని చంద్రమౌళి పాల్గొని,నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో దేవరకొండ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూతం సైదులు, డివిజన్ ప్రధాన కార్యదర్శి మేద సైదులు, మాల మహానాడు దేవరకొండ మండల అధ్యక్షులు బత్తుల దినా కర్ ,ఎర్ర వెంకటయ్య, నల్లవెల్లి వెంకటయ్య, నారీమల్ల మనోహర్, రవికుమార్, ఆశీర్వాదం, ఇర్మియ, బత్తుల పౌలు, బాబు, నూనె నరేష్, గోరటి వేణు తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఈ నెల 10 నుండి 17 వరకు “అమ్మ మాట అంగన్వాడి బాట”

**- జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి**

**నల్లగొండ,జూన్ 09 (వార్త వేదిక సూర్య):** రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈ నెల 10 నుండి 17 వరకు “అమ్మ మాట అంగన్వాడి బాట” కార్యక్రమాన్ని జిల్లా వ్యాప్తంగా పెద్ద ఎత్తున నిర్వహించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఒక ప్రకటనలో ఆదేశించారు. ఈ సందర్భంగా 3 సంవత్సరాలలోపు పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమంలో గ్రామ పంచాయతీలు ,గ్రామ ప్రజలను భాగస్వాములను చేయాలని తెలిపారు .

ఈనెల 10 న “అమ్మ మాట అంగన్వాడి బాట” ప్రారంభానికి అవసరమైన అన్ని ఏర్పాట్లను చేయాలని ఆమె జిల్లా సంక్షేమ అధికారిని, అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులను ఆదేశించారు. ఈ కార్యక్రమానికి తల్లిదండ్రులతో పాటు, గ్రామ పెద్దలు అందర్నీ భాగస్వాములను చేయాలని చెప్పారు. అంగన్వాడీ ఆవరణలను శుభ్రంగా ఉంచుకోవడం, అనవసరమైన సామాగ్రిని తొలగించడం, చెత్తా,చెదారం తీసేసి పిల్లలు సంతోషంగా అంగన్వాడీలో చేరేలా తల్లుల కమిటీలు, స్వయం సహాయక సంఘాలతో గ్రామంలో తిరగాలని,అంగన్వాడీ ద్వారా అందించే సేవల గురించి తెలియజేయాలన్నారు.రోజువారీ కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ తెలియజేస్తూ 10న అంగన్వాడీలను అలంకరించాలని, తల్లిదండ్రులు పిల్లలతో సెల్ఫీ దిగడం, అంగన్వాడీ స్థాయిలో తల్లుల కమిటీలు, గ్రామైక్య సంఘాలు, మహిళా స్వయం సహాయక



సంఘాలు, ప్రజా ప్రతినిధులను ఆహ్వానించి పండగ వాతావరణంలో కార్యక్రమాన్ని నిర్వహించాలని, 11 వ తేదీన ఇల్లిల్లు తిరిగి పూర్వ పాఠశాల విద్య పిల్లలను గుర్తించి తల్లిదండ్రులకు పాఠశాల పూర్వ విద్య గురించి, అంగన్వాడీ కార్యక్రమాల గురించి, కాలపట్టిక ,అన్ని విషయాలను తెలియ చేయాలని, పిల్లల్ని అంగన్వాడీలో చేర్చుకోవాలని ,పాఠశాల పూర్వ విద్య పూర్తిచేసిన పిల్లలకు సర్టిఫికెట్లు ప్రదానం చేయాలని, ఐదు సంవత్సరాల పైబడిన పిల్లల్ని ప్రాథమిక పాఠశాలలో చేర్పించాలని తెలిపారు. ఈ నెల 12 నుండి 16 వరకు అన్నీ అంగన్వాడీ కేంద్రాల పరిధిలో పోషన్ కిచెన్ గార్డెన్ ల అభివృద్ధి, పౌష్టికాహార ప్రాముఖ్యత తెలియజేయాలని, అభ్యసన కేంద్రాలకు గుర్తింపు, అందుకు తగ్గ మెటీరియల్లు సంసిద్ధం చేసుకోవడం, పిల్లల సంరక్షణ వంటివి చేపట్టాలన్నారు.

ఈ నెల 17న సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించాలని, పాఠశాల పూర్వ విద్య ప్రాముఖ్యతను మరోసారి అందరికీ తెలియజేయాలని, ఇందుకు సంబంధించి అంగన్వాడీల ద్వారా అందించే పుస్తకాలు, అసెస్మెంట్ కార్డులు ప్రదర్శించాలని, తల్లిదండ్రులతో పాటు, తాతలు,అమ్మమ్మలు,నానమ్మలు అందర్నీ పిలవాలని, గ్రామ పెద్దలను గ్రామంలోని ప్రజలను ఇందులో భాగస్వాములు చేయాలని, ఆరోగ్యంగా ఉన్న పిల్లల తల్లిదండ్రులకు అవార్డు ఇవ్వాలని, సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టాలని ఆమె ఆదేశించారు.

# ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ



**నల్లగొండ,జూన్ 09 (వార్త వేదిక సూర్య):** విద్యుత్తు వినియోగం లేకుండా, రైతుపై ఏలాంటి ఆర్థిక భారం పడకుండా ఇందిర సౌర గిరి జల వికాస పథకం ఉపయోగపడుతుందని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠీ అన్నారు. గతంలో ఈ పథకాన్ని ఇందిర జల ప్రభ, తదితర పేర్లతో అటవీ ప్రాంతంలోని గిరిజన రైతులకు అమలు చేయడం జరిగిందని, అయితే విద్యుత్తు ద్వారా బోర్లతో సాగునీటిని అందించే పద్ధతి ఉండేదని, ఇందిర సౌర గిరి జల వికాస పథకం కింద రైతులకు ఇలాంటి ఇబ్బందులను తొలగించడం, ముఖ్యంగా ఆర్థిక భారాన్ని తగ్గించేందుకు ఈ ఇందిర సౌర గిరి జల వికాస పథకం దోహదపడుతుందని తెలిపారు. జిల్లాలోని గిరిజన ప్రాంతాలైన దేవరకొండ, మిర్యాలగూడ తదితర గిరిజన ప్రాంతాలలోని 14 మండలాలలోఈ పథకాన్ని అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించడం జరిగిందని తెలిపారు. గుర్తించిన ఈ 14 మండలాల్లో సుమారు 6800 మంది గిరిజనులను ఇందిర సౌర గిరి జల వికాస పథకానికి గుర్తించడం జరిగిందని , ఆర్ ఓ ఎఫ్ ఆర్ కింద గిరిజనులకు పంపిణీ చేసిన భూముల్లో ఈ పథకం కింద సాగు చేసుకునే అవకాశం ఉన్నట్లు ఆమె వెల్లడించారు. సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజావాణి ఫిర్యాదుల స్వీకరణ అనంతరం ఇందిర సౌర గిరి జల వికాస పథకం పై ఆమె సమీక్షించారు. గిరిజన భూములు వర్షాధారమైనప్పటికి, ఇందిర సౌర గిరి జల వికాస పథకం కింద బోర్ మోటార్ ని



ఏర్పాటు చేసి సోలార్ ద్వారా విద్యుత్ ఇచ్చేలా కేంద్ర ప్రభుత్వం ద్వారా అమలు చేసే ఈ పథకం కింద ఒక యూనిట్ కు 6 లక్షలు ఖర్చు చేయడం జరుగుతుందని, ఆర్ ఓ ఎఫ్ ఆర్ పట్టా పొందిన, రెండున్నర ఎకరాల పొలం ఉన్న గిరిజన రైతులకు సోలార్ యూనిట్ ను ఇవ్వడం జరుగుతుందని,

మొదటి సంవత్సరం జిల్లాలో 270 మంది గిరిజనులకు ఈ పథకం అమలు చేసేందుకు ప్రణాళిక రూపొందించినట్లు తెలిపారు .జిల్లా స్థాయి కమిటీలో పూర్తిగా చర్చించిన మీదట కార్యాచరణ ప్రణాళికను రూపొందించి మండల స్థాయిలో ప్రణాళిక అమలు చేయడం జరుగుతుందని అన్నారు. ఈ పథకాన్ని పకడ్బందీగా అమలు చేసేందుకు సంబంధిత మండల ప్రత్యేక అధికారులు సైతం భాగస్వాములు కావాలని ఆమె పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో ఆర్జిఐ ద్వారా వచ్చిన దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా అధికారులను రెవిన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ ఆదేశించారు. ఈసీఐఎల్ ద్వారా దివ్యాంగులకు పంపిణీ చేయనున్న మోటార్ బ్యాటరీ సైకిళ్లు,తదితర అంశాలపై జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు. ఇన్చార్జి జిల్లా రెవెన్యూ అధికారి వై.అశోక్ రెడ్డి, డిఆర్డిఓ శేఖర్ రెడ్డి, జిల్లా గిరిజన సంక్షేమ అధికారి చత్రు నాయక్, జిల్లా అధికారులు ఉన్నారు.కాగా ఈ సోమవారం (68) ఫిర్యాదులు వచ్చాయి.

# మండల మహిళా సమైక్య అటెండర్స్‌కు వేతనాలు పెంచాలి

**డిఆర్డిఏ పిడి శేఖర్ రెడ్డికి వినతి పత్రం అందజేత**

**సిఐటియు జిల్లా అధ్యక్షులు సిహెచ్ లక్ష్మీనారాయణ**

**నల్లగొండ,జూన్ 09 (వార్త వేదిక సూర్య):** మండల మహిళా సమైక్య లో అటెండర్స్ గా 20 సంవత్సరాల నుండి పనిచేస్తున్న వారందరికీ కనీస వేతనం 18వేలు వెంటనే అమలు చేయాలని, సిఐటియు జిల్లా అధ్యక్షులు చినపాక లక్ష్మీనారాయణ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల మహిళా సమైక్య అటెండర్స్ సమస్యలు పరిష్కరించాలని డిఆర్ డి ఏ పిడి శేఖర్ రెడ్డి కి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ.. మండల మహిళ సమైక్య లు ఏర్పడిన నాటి నుండి 20 సంవత్సరాలుగా తక్కువ వేతనాలతో పనిచేస్తున్నారు. ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అనేక రకాల పనులు చేస్తున్నారు. జిల్లాలో అటెండర్స్ కి 2వేలు నుండి 6వేలు



వరకు మాత్రమే వేతనాలు ఇస్తున్నారని పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలతో ఈ వేతనాలు సరిపోక వారి కుటుంబాలు తీవ్రమైన ఆర్థిక ఇబ్బందులతో కొట్టుమిట్టాడుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు.

ఇన్ని సంవత్సరాలుగా కష్టపడి పనిచేస్తున్న వీరికి గుర్తింపు కార్డులు, పిఎఫ్ ,ఈఎస్ఐ, ప్రమాద బీమా,యూనిఫాం క్యాజువల్ సెలవులు అమలు కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. కనీసం ఉద్యోగ భద్రత కూడా లేని పరిస్థితి దాపురించిందని అన్నారు. ఇప్పటికైనా జిల్లా అధికారులు వెంటనే వీరి వేతనాలు పెంచే విధంగా ఇతర సమస్యలు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనియెడల అటెండర్స్ అందరూ పోరాటాలకు సిద్ధమవుతారని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా నాయకులు ఉల్లెందుల సైదులు, లింగమ్మ, సుదర్శన్, కమలమ్మ, సుధాకర్ మణమ్మ, సైదమ్మ ,లక్ష్మమ్మ, తదితరులు పాల్గొన్నారు.

# డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలి

**అక్రమ అరెస్టులను ఖండించండి: సిపిఎం**

**నల్లగొండ,జూన్ 09 (వార్త వేదిక సూర్య):**

మా నుండి ఎలాంటి ఆందోళనల కార్యక్రమాలు లేకున్నప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలంటూ అక్రమంగా ముందస్తు అరెస్టు చేయడాన్ని సిపిఎం పట్టణ కార్యదర్శి దండెంపల్లి సత్తయ్య, డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా కమిటీ కన్వీనర్ ఆవుట రవీందర్ లు ఖండించారు.

సోమవారం పోలీసులు అక్రమంగా ముందస్తు అరెస్టు చేసి వన్ టౌన్ పోలీస్ స్టేషన్ కి తీసుకువచ్చారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్లో వారు విలేకరులతో మాట్లాడుతూ లాటరీ ద్వారా ఎంపికైన డబుల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని , మౌలిక సదుపాయాలు కల్పించాలని అనేక రూపాలలో




ఆందోళనలు చేయడం జరిగిందని గుర్తు చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు నిర్మాణాల దశలో ఉన్నందున ఇంకా ఎలాంటి పోరాట కార్యక్రమం రూపొందించలేదని అన్నారు. ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని పలుమార్లు అధికారులకు విజ్ఞప్తి చేయడం జరిగిందని అన్నారు. సోమవారం డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల విషయంలో ఎలాంటి ఆందోళన కార్యక్రమం లేనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాలంటూ పోలీసులు అరెస్ట్ చేసి స్టేషన్ తీసుకురావడం సరైనది కాదని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు అమలు చేయకుండా కొంతమంది నాయకులను అరెస్టు చేయడం ద్వారా పోరాటాలను ఆపుతామని అనుకోవడం అవివేకం అని అన్నారు. తక్షణమే లాటరీ ద్వారా ఎంపికైన డబల్ బెడ్ రూమ్ లబ్ధిదారులకు ప్రొసీడింగ్ ఆర్డర్స్ ఇవ్వాలని, మౌలిక సదుపాయాలు పూర్తి కాగానే స్వాధీనపరచాలని వారు డిమాండ్ చేశారు.

## దేవరకొండ డాక్టర్ బి.ఆర్ అంబేడ్కర్ గ్రంథాలయంలో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీ ఎన్నిక

**దేవరకొండ, జూన్ 09 (వార్త వేదిక సూర్య):** తెలంగాణ రాష్ట్రం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం (రిజిస్ట్రేషన్ నెంబర్.1033/77) రాష్ట్ర కమిటీ



ఆదేశానుసారం రాష్ట్రవ్యాప్తంగా అంబేద్కర్ యువజన సంఘాలను బలోపేతం చేయడానికి జిల్లా/ నియోజకవర్గం /పట్టణం/మండలం/గ్రామం/వార్డు/నూతన కమిటీలను ప్రకటించుటకు తెలంగాణ రాష్ట్ర అంబేద్కర్ యువజన సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్ కి ఆదేశాలు జారీ చేయడం జరిగింది. ఇట్టి ఆదేశాలను గౌరవిస్తూ (నల్గొండ జిల్లా) దేవరకొండ నియోజకవర్గం ఇంచార్జ్ ఎర్ర ఆంజనేయులు అధ్యక్షతన నూతన కమిటీలను ఏర్పాటు చేయుటకు సమావేశం ఏర్పాటు చేసి అట్టి సమావేశంలో ఉత్సాహవంతులైన ఎస్సీ ఎస్టీ బీసీ ముస్లిం మైనార్టీ మరియు క్రిస్టియన్ సామాజిక వర్గాల వారి పట్ల మరియు సమాజం పట్ల సామాజిక అవగాహన కలిగి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సిద్ధాంతాల పట్ల ఉద్యమ నేపథ్యంకలిగి ఉన్న నల్లగొండ జిల్లా దేవరకొండ నియోజకవర్గం లో అంబేద్కర్ యువజన సంఘం నూతన కమిటీని నియమించారు జిల్లా కార్యదర్శిగా సలికినేని టైగర్ జీవ దేవరకొండ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శిగా కొంద్ర పల్లి నగేష్ దేవర కొండ మండల అధ్యక్షులుగా సలికినేని సాలయ్య చందంపేట మండల అధ్యక్షులుగా నాగిళ్ల వెంకటయ్య కొండమల్లేపల్లి మండల అధ్యక్షులుగా కూర శ్రీకాంత్ గార్లను నియమించి నియామక పత్రాలను అందించడం జరిగింది.

ఈ సందర్భంగా ఎన్నికైన వారు మా పై నమ్మకంతో మాకు బాధ్యతలు ఇచ్చిన జిల్లా అధ్యక్షులు కొండేటి వెంకట్ నియోజకవర్గం ఇన్చార్జి ఎర్ర ఆంజనేయులు గార్లకు ప్రత్యేకమైన జై భీమ్ లు తెలుపుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం బలోపేతానికి కంకణ బద్ధులై పని చేస్తామని వారు తెలియజేశారు



## ఉరుమడ్ల గ్రామానికి బస్ సౌకర్యం కల్పించాలని వినతి

**నల్లగొండ,జూన్ 09 (వార్త వేదిక సూర్య):** ఉరుమడ్ల గ్రామానికి గతంలో ఉన్నటువంటి చిట్యాల నుంచి ఉరుమడ్ల గ్రామం మీదుగా మునుగోడు వరకు, ఉరుమడ్ల నుండి హైదరాబాద్ కు నైట్ హాల్ట్ బస్సు (ఉదయం 6 గంటలకు ఉరుమడ్ల నుండి హైదరాబాద్ వెళ్లే విధంగా) దేవరకొండ నుండి ఉరుమడ్ల మీదుగా యాదగిరి గుట్ట వరకు, బస్సు సౌకర్యం కల్పించాలని, ఉరుమడ్ల గ్రామస్తులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సిఎం భట్టి విక్రమార్క , తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమమంలో చిట్యాల మార్కెట్ డైరెక్టర్ కోనేటి యాదగిరి, మాజీ ఎంపిటిసి పోలగోని స్వామి, సీనియర్ నాయకులు పల్లపు బుద్ధుడు,సోషల్ మీడియా ఇంచార్జీ పట్ల జనార్ధన్, పాకాల దినేష్,రూపని యాదయ్య, మర్రి రమేష్ మర్రి శ్రీకాంత్, ఉయ్యాల నరేష్, ఎలిమినేటి హరీ ప్రసాద్, జనపాల జానయ్య, బోయ సాయు మరియు తదితరులు పాల్గొన్నారు.

www.vaarthavedhikasurya.com
వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY






## పేదలకు ఇళ్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ పార్టీదే

### 9వ వార్డు అధ్యక్షులు మలిగే మల్లేష్

**చౌటుప్పల్, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని చౌటుప్పల్ మున్సిపాలిటీ 9వ వార్డు కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మల్లేష్ అన్నారు. సోమవారం 9వ వార్డులో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజా కార్యక్రమాలు 9వ వార్డు అధ్యక్షులు మలిగే మల్లేష్‌గారి ఆధ్వర్యంలో జరిగాయి. ఈ



సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడైనా పేదల పార్టీ అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వడం జరిగిందన్నారు. గతంలో కూడా కాంగ్రెస్ పార్టీ హయాంలోనే పేద ప్రజలకు గతంలో ఇళ్లు మంజూరయ్యాయని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపాలిటీ అధ్యక్షులు మొగుదాల రమేష్ గౌడ్, నాయకులు సూర్కంటి బాలకృష్ణారెడ్డి మలిగే బసవయ్య బొంగు రమేష్ గౌడ్ మలిగే సాయి కిరణ్, 9వ వార్డులో రుద్ర సుజాత, సుల్తాన్, సత్తమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇందిరమ్మ ఇండ్ల భూమి పూజ కార్యక్రమంలో తదితరులు పాల్గొన్నారు

## కేంద్ర మంత్రి బండి సంజయ్‌ని కలిసిన చౌటుప్పల్ బీజేపీ నాయకులు

**చౌటుప్పల్, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ రెండవసారి ఎంపీగా ఎన్నికై సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా సోమవారం చౌటుప్పల్ మండల బిజెపి నాయకులు కరీంనగర్ క్యాంప్



ఆఫీసులో మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు బత్తుల జంగయ్య గౌడ్, ఉడుగు వెంకటేశం గౌడ్, ఉడుగు యాదయ్య గౌడ్, గట్టు మొగలయ్య ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణంలో ఎలక్ట్రిక్ బస్‌లు ప్రారంభం

**నల్లగొండ,జూన్ 09 (వార్త వేదిక సూర్య):** సూర్యాపేట పట్టణం లోని ఆర్టీసీ డిపోలో తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ 45 ఎలక్ట్రిక్ బస్ లను



ప్రారంభించారు. ఈ సందర్భంగా తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మాట్లాడుతూ.. దేశానికే తలమానికం అయిన పథకం మహాలక్ష్మి పథకం, ఈ పథకాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు సక్రమంగా అమలు చేస్తున్నారు. మహాలక్ష్మి పథకం ద్వారా తెలంగాణ రాష్ట్ర మహిళకు ఎంతో మేలు జరుగుతుంది. మహాలక్ష్మి పథకం ద్వారా బస్సుల వినియోగం ఎక్కువ అయ్యింది , దీని వల్ల ఎక్కువ బస్సులను పెంచాల్సిన అవసరం ఏర్పడింది. కాలుష్య రహిత తెలంగాణ ధ్యేయంగా ఎలక్ట్రిక్ బస్సులను సర్కార్ ప్రారంభిస్తోంది. అసలు ఆర్టీసీ ఉంటాదా అనే సందేహం గతంలో ఉంది కాని నేడు ఆర్టీసీ సంస్థ చాలా అభ్యున్నతి చెంది, ప్రజలకు సేవలను అందిస్తోంది అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ఉత్తమ్ పద్మావతి ,మందుల సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్, ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు.

# వివేక్ వెంకటస్వామికి... మంత్రివర్గంలో చోటు కల్పించడంపై హర్షం వ్యక్తం

### మాలమహానాడు మండల ప్రధాన కార్యదర్శి కట్ట గాలిభ్ రోషన్



**చౌటుప్పల్, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** తెలంగాణ ఉద్యమంలో కీలక భూమిక పోషించిన గడ్డం వివేక్ వెంకటస్వామి నేడు మంత్రివర్గంలో వికసించడం ఉద్యమకారులకు, దళిత సంఘాలకు ఆనందాన్ని కలిగిస్తుందాని, తండ్రి గడ్డం వెంకటస్వామి (కాకా) బాటలో రాజకీయాల్లోకి వచ్చిన ఆయన తెలంగాణ రాజకీయాల్లో తనదైన ముద్ర వేసుకున్నారు. ఆది నుంచి ప్రజాసేవలోనే పాతుకుపోయిన కుటుంబంలో పెరిగిన వివేక్ ఏ పదవిలో ఉన్న సమాజం పట్ల బలమైన బాధ్యతను పెంచుకున్నారు. చెన్నూరు నియోజకవర్గం నుంచి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా బరిలో దిగి ఎమ్మెల్యేగా ఘన విజయం సాధించారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సామాజిక న్యాయం పాటించి మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ మాల సామాజిక వర్గానికి చెందిన చెన్నూరు ఎమ్మెల్యే గడ్డం వివేక్ వెంకటస్వామికి మంత్రి పదవి ఇవ్వడాన్ని స్వాగతిస్తూ హర్షం వ్యక్తం చేస్తున్న నారాయణపురం మండల మాల మహానాడు ప్రధాన కార్యదర్శి కట్ట గాలిభ్ రోషన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మాలలకు మంత్రివర్గంలో అవకాశం కల్పించడాన్ని స్వాగతిస్తూ కాంగ్రెస్ పార్టీ అధిష్టానానికి కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు. తెలంగాణలో మాల జాతి సామాజిక వర్గానికి పెద్దదిక్కై ముందుండి సామాజిక వర్గాన్ని చైతన్యపరిచి, మాలలకు అండగా నిలిచిన మాల జాతి ముద్దుబిడ్డ వివేక్ వెంకటస్వామి రానున్న రోజుల్లో మన మాల సామాజికవర్గాన్ని విద్య, వైద్యం, రాజకీయాల్లో అండగా నిలవాలని మీ పక్షాన మీకు మద్దతుగా మన జాతి మీ వెంటే నడుస్తుందని మాట్లాడారు. ప్రభుత్వంలో ఉండి కూడా మాల జాతికి అన్యాయం జరిగిన రోజున ప్రశ్నించే గొంతుకై, యుద్ధానికి సిద్ధమై లక్షలాది మంది మాలలను ఏకతాటిపైకి తెచ్చిన గొప్ప నేత వివేక్ వెంకటస్వామి అని ఈ సందర్భంగా గుర్తు చేశారు. ప్రభుత్వంలో మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సందర్భంగా దళిత సంఘాల ఆధ్వర్యంలో మాల మహానాడు తరపున హర్షం వ్యక్తం చేశారు. త్వరలోనే మంత్రి గడ్డం వివేక్ ని మునుగోడు నియోజకవర్గ వ్యాప్తంగా దళిత సంఘాల,మాలల మహానాడు ఆధ్వర్యంలో ఆత్మీయ సన్మాన సభను సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో ఏర్పాటు చేసి వివేక్ వెంకటస్వామిని ఆహ్వానిస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలో మాలలకు జరిగిన అన్యాయాన్ని మంత్రి వివేక్ వెంకటస్వామి దృష్టికి తీసుకు వెళ్లి అర్హులకు ఇండ్లు లేని మాలలకు ఇందిరమ్మ ఇల్లు వచ్చే విధంగా ఉద్యమిస్తామని,న్యాయం జరిగే వరకు మీ నాయకత్వం పోరాడుతామని మాలమాహానాడు మండల ప్రధాన కార్యదర్శి కట్ట గాలిభ్ రోషబ్ పత్రిక ప్రకటన ద్వారా తెలిపారు.








# సమున్నత వ్యక్తిత్వం, సౌశీల్యమును విద్యార్థులలో పెంపొందించాలి

### - ఏసిపి మధుసూదన్ రెడ్డి

**చౌటుప్పల్, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** సమున్నత వ్యక్తిత్వం సౌశీల్యమును విద్యార్థుల్లో పెంపొందించాలని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి అన్నారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని బడుగు రామస్వామి కమలమ్మ ఫౌండేషన్ మరియు పాలకుర్ల శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో అత్యద్భుత ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు జ్ఞాన దీప్తి పురస్కారములను చౌటుప్పల అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్ పి. మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా జ్ఞాన దీప్తి పురస్కారములు అందజేశారు. జిల్లా వ్యాప్తంగా ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మరియు మోడల్ స్కూల్ లలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలల్లో ప్రతిభ కనబరిచిన 30 మంది విద్యార్థులకు పురస్కారాలు అందజేశారు. ఈ సందర్భంగా అసిస్టెంట్ కమిషనర్



ఆఫ్ పోలీస్ ఏసిపి మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలలో ఉన్న సౌకర్యాలను తమ అనుకూలంగా మలుసుకొని ప్రతిభను ప్రదర్శించాలన్నారు. చిన్నతనం నుండి చదువులపై ఏకాగ్రత సాధించి ఉన్నత స్థానాలు పొంది పుట్టిన జన్మభూమికి పేరు తేవాలన్నారు. అందుకొరకు సమున్నత వ్యక్తిత్వమును సౌశీల్యమును పెంపొందించుకోవా లన్నారు. ఆకర్షణలకు దూరంగా ఉండి మొబైల్ ఫోన్ల వినియోగాన్ని తగ్గించాలన్నారు. శ్రీ బడుగు రామస్వామి కమలం ఫౌండేషన్ చైర్మన్ బడుగు శ్రీరాములు మాట్లాడుతూ కృత్రిమ మేధస్సు పై శ్రద్ధ తగ్గించి సహజ మేధస్సు పెంపొందించుకోవాలని అన్నారు.

శ్రీ పాలకూర శివయ్య గౌడ్ స్మారక ఫౌండేషన్ చైర్మన్ పాలకూర మురళి గౌడ్ మాట్లాడుతూ పల్లెల నుండి యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ పరీక్షలకు విద్యార్థులు సన్నద్ధం కావాలని దాని కొరకు ఫౌండేషన్ ఆధ్వర్యంలో మూడు నెలలకు ఒకసారి ఉచిత అవగా హన శిబిరాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో దబ్బటి శేఖర్, అక్షయ, పోలోజు రాజు వెంకటాచారి పిల్లల తల్లిదండ్రులు పాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# రజకుల ఉచిత కరెంటు పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలి

### కరెంటోళ్ల వేధింపులు ఆపాలి

### 17న జరిగే మహాధర్నాను జయప్రదం చేయండి

**యాదగిరిగుట్ట టౌన్, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** రజక వృత్తి దారుల ఉచిత విద్యుతు పథకం పెండింగ్ బిల్లులు ప్రభుత్వం వెంటనే చెల్లించాలని, కరెంటోళ్ల వేధింపులను ఆపాలని, మోడ్రను దోబీఘాట్లు నిర్మించాలని జూన్17న ఇందిరాపార్కు హైద రాబాద్‌లో జరిగే మహాధర్నాలో వేలాదిగా పాల్గొని కార్యక్రమాని జయప్రదం చేయాలని రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి వడ్డేబోయినవెంకటేష్ పిలుపునిచ్చారు. మహాధర్నాను జయప్రదం చేయాలని కరపత్రాలతో యాదగిరిగుట్టలో ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచార కార్యక్రమంలో పాల్గొన్న వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్రంలో సుమారుగా లక్ష మందికి పైగా విద్యుత్ కనెక్షన్లు ఉన్నా యని దీని ద్వారా వృత్తిదారులు ఉపాధి పొందుతున్నారని ,ఈ పథకం ద్వారా ఆర్థికంగా వృత్తిపరంగా ఎంతో ఉపయోగపడిం దన్నారు. గత సంవత్సరం కాలంగా ఉచిత విద్యుత్ పథకానికి రజకులకు రూ.187 కోట్లు పెండింగ్ బకాయి బిల్లులు బడ్జెట్ ప్రభుత్వం విద్యుత్ శాఖకు చెల్లించలేదు అట్టి పెండింగ్ బిల్లులు పెరగడంతో విద్యుత్ శాఖ అధికారులు గ్రామంలో మరియు మున్సిపాలిటీలు మండల కేంద్రాలు వివిధ జిల్లాలలో వృత్తిదారుల బిల్లులు చెల్లించాలని కరెంటు తీవ్రమైన ఒత్తిడి చేస్తున్నారన్నారు. కొన్నిచోట్ల కనెక్షన్లు కూడా తొలగించి వేస్తామని బెదిరిస్తున్నారని , ఇస్త్రీకి అద్దెకు తీసుకున్న షట్టర్ యజమానులు లాండ్రీ షాపులను కాల్ చేయాలనే ఒత్తిడి చేస్తున్నారన్నారు. ఒక్కొక్క వృత్తిదారుడికి 60 నుంచి 70 వేల వరకు కరెంటు పెండింగ్ బిల్లులు ఉన్నాయని



వాటిని వెంటనే ప్రభుత్వం బడ్జెట్ రిలీజ్ చేసి విద్యుత్ శాఖకు పూర్తిగా చెల్లించే జీరో బిల్లు అయ్యే విధంగా చేయాలని పలుమార్లు వృత్తిదారుల సంఘం ఆధ్వర్యంలో ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ల సమస్య పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యంగా ప్రభుత్వం వ్యవహ రిస్తుందని అన్నారు.

ఈ ఉచిత విద్యుత్ కమర్షియల్ క్యాటగిరి ఎల్టి2లో ఉండడం మూలంగా యూ డి ఎస్, ఎల్ డి సి ,అదనపు లోడ్ చార్జీల పేరుతో యూజర్ చార్జీల వృత్తిదారులపై అదనపు భారాలు వేస్తున్నారన్నారు. పై సమస్యల సాధనకై జూన్ 17న మంగళవారం రోజున ఉదయం 10 గంటలకు ఇంద్ర పార్క్ వద్ద మహా దండం తలపెట్టామని ఈ ధర్నా కార్యక్రమంలో జిల్లా నుంచి వృత్తి ధరలు పెద్ద ఎత్తున హాజరై జయప్రదం చేయాల్సిందిగా వెంకటేష్ కోరారు.

ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు అవనగంటి స్వామి, వడ్డెమాను బాలరాజు, జిల్లా సహాయ కార్యదర్శి వడ్డెమాను రవి, జిల్లా కమిటీ సభ్యులు వడ్లకొండ రమేష్, వృత్తిదారులు బొజ్జ శంకరయ్య, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు అండగా ఎర్రజెండా

**చౌటుప్పల్, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** పేద ప్రజలకు ఎర్రజెండా ఎల్లవేళలా అండగా ఉంటుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బచ్చన గొని గాలయ్య. అన్నారు .సోమవారం రోజున సిపిఐ చౌటుప్పల్ మున్సిపల్ శాఖ మహాసభ జరిగింది.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూమి కోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం, సాగించిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 4500 మంది ప్రాణత్యాగంతో పదివేల ఎకరాల భూమిని పేదలకు పంచిన చరిత్ర కమ్యూనిస్టులు దేనని అన్నారు. అదే స్ఫూర్తితో సాగు త్రాగునీరుకై ఉద్యమాలు నడుపుతూ పేద ప్రజల సమస్యల పరిష్కారానికి భవిష్యత్తులో పోరాటాలు నిర్వహించడంలో సిపిఐ ముందుంటుందన్నారు. సిపిఐ మండల కార్యదర్శి పల్లె శేఖర్ రెడ్డి మాట్లాడుతూ చౌటుప్పల్ మున్సిపాలిటీలో త్రాగునీరు అందించడంలో అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని 10 రోజులకు ఒకసారి రెండు డ్రమ్ముల నీరు అందిస్తే ఎలా వాడుకుంటారని ప్రశ్నించారు. అధికారులకు ఇంటి పన్నులు వసూలు మీద ఉన్న శ్రద్ధ త్రాగునీరు అందించడంలో లేదని అన్నారు.

తాగునీటి సమస్య పరిష్కరించినట్లయితే మున్సిపాలిటీలోని ప్రజలను సమీకరించి మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు. శాఖ మహాసభలో నూతన కార్యదర్శిగా పగిళ్ల మోహన్ రెడ్డి, సహాయ కార్యదర్శిగా ఉడత రామలింగం ను




ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో ఎస్ ఏ రెహమాన్, టంగుటూరి రాములు, బత్తుల సుధాకర్, కొండూరు వెంకటేష్, బెదరకోట యాదయ్య, గంగసపల్లి నరసింహ, పటేల్ నర్సిరెడ్డి, శీను, దాసరి మనోహర్, బద్దుల తేజ, మహేశ్వరం యాదయ్య, బోయ మంకులు, రేగొండ బిక్షపతి, శివ తదితరులు పాల్గొన్నారు.

# శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి వార్షికోత్సవ కరపత్రిక ఆవిష్కరణ

**చౌటుప్పల్, 09 జూన్ (వార్త వేదిక సూర్య):** సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి దేవాలయం 10 వార్షికోత్సవం సందర్భంగా దేవాలయంలో సోమవారం దేవాలయ అధ్యక్షులు కాంసెట్టి భాస్కర్ గుప్తా ఆధ్వర్యంలో కరపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కంశెట్టి భాస్కర్ గుప్తా మాట్లాడుతూ బ్రహ్మోత్సవాలను ప్రతి ఒక్కరూ చేసి విజయవంతం చేయాలని ఆయన కోరారు. జూన్ 10, 11, మంగళ బుధవారం రోజులలో శ్రీ సత్యదేవ సహిత అయ్యప్ప స్వామి 10 బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించడానికి ఏర్పాట్లు చేశామన్నారు. కార్యక్రమాలు నేటి నుండి ఉదయం సుప్రభాతం గోపూజ గణపతి పూజ స్వస్థ పుణ్యాహవాచనం ధ్వజా రోహణం తదుపరి దేవాలయంలో మూలవిరాట్లకు పంచామృత అభిషేకములు తదుపరి తీర్థ ప్రసాద వితరణ మధ్యాహ్నం అన్నప్రసాద వితరణ మరియు సాయంత్రం 6 గంటలకు శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్నాము అదేవిధంగా పదకొండవ తేదీ



బుధవారము ఉదయం సుప్రభాత సేవ ఏడు గంటల 30 నిమిషాలకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి సామూహిక వ్రతాలు హోమము 11 గంటలకు శ్రీ రమా సహిత సత్యనారాయణ స్వామి కల్యాణోత్సవం ఘనంగా నిర్వహిస్తున్నాము మరియు సాయంత్రం 6 గంటలకు శ్రీ అయ్యప్ప స్వామి వారికి పంచామృత అభిషేకములు, మహా పడిపూజ భజన కార్యక్రమం తదుపరి అన్న ప్రసాద వితరణ కార్యక్రమంలో ఈ రెండు రోజుల బ్రహ్మోత్సవాలకు అయ్యప్ప భక్తులు దాతలు చౌటుప్పల పట్టణ మరియు మండల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ అయ్యప్ప స్వామి కృపకు పాత్రులు కాగలరని కోరుచున్నాము.

ఈ కార్యక్రమంలో దేవాలయ వ్యవస్థాపక అధ్యక్షులు బొబ్బిళ్ళ మురళి గురు స్వామి, నాయకులు మోగుదాల రమేష్ గౌడ్, సుర్వి నరసింహా గౌడ్ తిరందాసు జగన్, అంతటి రాము గౌడ్ సుక్క సుదర్శన్, కర్నాటి శ్యాం కుమార్, బొడ్డు రాజేందర్ రెడ్డి ఆలయ అర్చకులు ఓంకార్ శాస్త్రి ఆంజనేయచారి, కాసోజు మధు తదితరులు పాల్గొన్నారు..



# “తమ్ముడు” ట్రైలర్ రిలీజ్

ప్రముఖ నిర్మాణ సంస్థ శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ నిర్మాణంలో నితిన్ హీరోగా శ్రీరామ్ వేణు దర్శకత్వంలో రూపొందుతున్న ప్రెస్టీజియస్ మూవీ “తమ్ముడు”. ఈ చిత్రంలో లయ, వర్ష బొల్లమ్మ, సప్తమి గౌడ కీలక పాత్రలు పోషిస్తున్నారు. జూలై 4న “తమ్ముడు” సినిమా వరల్డ్ వైడ్ గా గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఈ రోజు ఈ సినిమా ట్రైలర్ రిలీజ్ డేట్ అనౌన్స్ మెంట్ చేశారు మేకర్స్. ఈ నెల 11న సాయంత్రం 5 గంటలకు “తమ్ముడు” సినిమా ట్రైలర్ విడుదల చేయబోతున్నట్లు క్రియేటివ్ గా, ఎంటర్ టైనింగ్ వీడియోతో తెలిపారు.

“తమ్ముడు” మూవీ ట్రైలర్ రిలీజ్ అనౌన్స్ మెంట్ వీడియో ఫన్నీగా డిజైన్ చేశారు. తాను గట్టిగా అడిగినందు వల్లే ఈ చిత్ర రిలీజ్ డేట్ ను ప్రకటించారని, ట్రైలర్ రిలీజ్ చేయమని అడిగితే చేస్తారని హీరోయిన్ వర్ష బొల్లమ్మ చెప్పగా, తాను అడిగితేనే మూవీ రిలీజ్ డేట్ చెప్పారని లయ అంటుంది. వీళ్లిద్దరితో పోటీ పడుతూ స్వసిక విజయన్, సప్తమి గౌడ, బేబి శ్రీరామ్ దిత్య తాము చెప్పడం వల్లే “తమ్ముడు” మూవీ రిలీజ్ డేట్ ను ప్రకటించారని అంటారు. ఇలా వీళ్లు గొడవ పడుతుండగా, దర్శకుడు శ్రీరామ్ వేణు వచ్చి ‘మీ డౌట్స్ అన్నీ క్లారిఫై కావాలంటే ట్రైలర్ చూడండి.’ అని చెప్తాడు. ట్రైలర్ అనౌన్స్ మెంట్ ఇలా సరికొత్తగా డిజైన్ చేయడం మూవీ లవర్స్ దృష్టిని ఆకర్షిస్తోంది.

శ్రీ వెంకటేశ్వర క్రియేషన్స్ సంస్థతో హీరో నితిన్, దర్శకుడు శ్రీరామ్ వేణుకు మంచి అనుబంధం ఉంది. హీరో నితిన్ దిల్, శ్రీనివాస కళ్యాణం వంటి మూవీస్ చేయగా..దర్శకుడు శ్రీరామ్ వేణు నాని హీరోగా ఎంసీఏ, పవర్ స్టార్ పవన్ కల్యాణ్ హీరోగా వకీల్ సాబ్ వంటి సూపర్ హిట్ చిత్రాలు రూపొందించారు. ఇప్పుడు ఈ ముగ్గురి కాంబినేషన్ లో “తమ్ముడు” సినిమా వస్తుండటం అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. ప్రేక్షకులకు మర్చిపోలేని సినిమాటిక్ ఎక్స్పీరియన్స్ ను “తమ్ముడు” సినిమాతో అందించబోతున్నారు దర్శకుడు శ్రీరామ్ వేణు.



# ట్రిపుల్ రోల్‌లో బన్నీ

విశ్వ నటుడు కమల్ హాసన్ మాత్రమే దశావతారం ఎత్తారు. ఆ సినిమా లో ఏకంగా పది పాత్రలు పోషించిన ఏకైక ఇండియన్ లెజెండరీగా చరిత్ర సృష్టించారు. అలాంటి నటుడుకి ద్విపాత్రాభినయం... త్రిపాత్రాభి నయాలు అన్నది చాలా చిన్న విషయం. అటుపై చియాన్ విక్రమ్ రకరకాల పాత్రలు పోషించారు. వివిధ గెటప్స్ లో ప్రేక్షకులను అలరించారు.

నటులుగా దేశంలోనే ఇద్దరు ఎంతో ప్రత్యేకమైన వాళ్లు. కమల్ హాసన్ తర్వాత స్థానం ఎవరిది అంటే విక్రమ్ మాత్రమే అర్హుడు అనడంలో ఎలాంటి సందేహం లేదు. అతడి ప్రతిభ పాత్రలు మాత్రమే ఆ స్థానాన్ని కట్టబెట్టాయి. టాలీవుడ్ లోనూ చాలా మంది నటులు డ్యూయెల్ రోల్ పోషించారు. అయితే నేటి జనరేషన్ హీరోలు త్రిపాత్రాభినయం ఎవరూ చేయలేదు. రామ్ చరణ్, మహేష్, ప్రభాస్, ఎన్టీఆర్ ఇలా చాలా మంది స్టార్లు ఉన్నారు. కానీ ఎవరూ ఇంతవరకూ మూడు పాత్రలు పోషించలేదు. అయితే ఇప్పుడా సాహసం ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ చేస్తున్నాడు. బన్నీ 22వ చిత్రం అట్లీ తెరకెక్కిస్తోన్న సంగతి తెలిసిందే. గ్లోబల్ రేంజ్ లో ఈ చిత్రాన్ని ప్లాన్ చేస్తున్నాడు. ఈ సినిమా నిర్మాణం కోసం సన్ పిక్చర్స్ వందల కోట్లు ఖర్చు చేస్తుంది. ప్రీ ప్రొడక్షన్ పనులకే కోట్ల రూపాయలు ఖర్చు చేస్తుంది. ఎక్కడా రాజీ పడకుండా ముందుకెళుతోంది. అయితే ఈసినిమా స్టోరీ బన్నీ ని త్రిపాత్రాభినయానికి డిమాండ్ చేస్తుందిట. ఇప్పటి వరకూ ద్విపాత్రాభినయం అంటూ ప్రచారం సాగింది. కానీ రెండ కాదు మూడు పాత్రలు పోషి స్తున్నాడు? అన్నది కొత్త అంశం. ఇదే నిజమైతే ఇది రికార్డు అవుతుంది. ఇంతవరకూ ఏ హీరో మూడు పాత్రలు పోషించే సాహసం చేయలేదు. ఏ డైరెక్టర్ కూడా ఆ ఛాన్స్ తీసుకోలేదు. ఒకటి లేదా రెండు పాత్రతోనే హీరో పాత్రలను చుట్టేసేవారు. కానీ అట్లీ మాత్రం బన్నీతో మూడు పాత్రలు వేయించి మరో విశ్వనటుడిని తయారు చేస్తున్నాడు.



# దసరా స్పెషల్‌గా సెప్టెంబర్ 25న ‘అఖండ 2: తాండవం’

గాడ్ ఆఫ్ మాసెస్ నందమూరి బాలకృష్ణ, బ్లాక్ బస్టర్ మేకర్ బోయపాటి శ్రీను హైలీ యాంటిసిపేటెడ్ ‘అఖండ 2: తాండవం’ కోసం నాల్గవ సారి కొలాబరేట్ అయ్యారు. ఈ హై-ఆక్టేన్ సీక్వెల్ కథ, స్కేల్, నిర్మాణం, సాంకేతిక నైపుణ్యం.. ప్రతి అంశంలో అఖండను మించి ఉంటుదని హామీ ఇస్తోంది. ప్రతిష్టాత్మకమైన 14 రీల్స్ ప్లస్ బ్యానర్‌పై నిర్మాతలు రామ్ ఆచంట, గోపీచంద్ ఆచంట అత్యంత భారీ స్థాయిలో ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఎం. తేజస్విని నందమూరి సగర్వంగా సమర్పిస్తున్నారు. బాలకృష్ణ పుట్టినరోజు(జూన్ 10) పురస్కరించుకొని ‘అఖండ 2: తాండవం’ సెన్సేషనల్ టీజర్ ని రిలీజ్ చేశారు మేకర్స్. టీజర్ అదిరిపోయింది. ఈ టీజర్ తో బాలయ్యకు బెస్ట్ బర్త్ డే గిఫ్ట్ అందించింది అఖండ 2 టీం. ఈ టీజర్‌లో అద్భుతమైన ఎలిమెంట్ ఫెరోషియస్, డివైన్ తో కూడిన బాలకృష్ణ సెన్సేషనల్ లుక్. ఇది పాత్రకు పర్ఫెక్ట్ యాప్ట్ అయ్యింది. బాలకృష్ణను అందరికంటే అద్భుతంగా ప్రెజెంట్ చేయగలరని బోయపాటి మరోసారి నిరూపించారు.

టీజర్‌లో త్రిశూలం నంది, మంచుతో కప్పబడిన కైలాసం నేపథ్యం మెస్మరైజ్ చేశాయి. ఇది పాత్ర వెనుక ఉన్న రీసెర్చ్, సినిమా ఇతివృత్తాన్ని ప్రజెంట్ చేశాయి. బాలకృష్ణ ఫెరోషియస్ యాక్షన్ గూస్ బంప్స్ తెప్పించింది. ‘‘నా శివుడి అనుమతి లేనిదే ఆ యముడైన కన్నెత్తి చూడడు. నువ్వు చూస్తావా.. అమాయకుల ప్రాణాలు తీస్తావా ‘అంటూ అఘోర పాత్రలో బాలయ్య చెప్పిన పవర్ ఫుల్ డైలాగ్ మెస్మరైజ్ చేసింది.

రౌడీలని పక్కకు విసిరే సన్నివేశాలు, త్రిశూలం షాట్ మైండ్ బ్లోయింగ్ గా వున్నాయి. యాక్షన్ కొరియోగ్రాఫర్లు రామ్-లక్ష్మణ్ బాలకృష్ణ మాస్ అప్పీల్‌ను అద్భుతంగా ప్రజెంట్ చేశారు. బాలకృష్ణ చెప్పిన డైలాగులు పవర్ ఫుల్ గా అద్భుతంగా వున్నాయి. థమన్ నేపథ్య సంగీతంన నెక్స్ట్ లెవల్ లో వుంది. బాలకృష్ణ చిత్రానికి సంగీతం అందించే విషయంలో థమన్ కంప్లీట్ డిఫరెంట్ వరల్డ్ లో చేస్తారని మరోసారి రుజువైయింది. 14 రీల్స్ ప్లస్ నిర్మాణ విలువలు అత్యున్నత స్థాయిలో ఉన్నాయి. ప్రతి ఫ్రేమ్ చాలా గ్రాండియర్ గా వుంది.

ప్రస్తుతం, ఈ సినిమాను జార్జియాలోని గ్రాండ్ లొకేల్స్‌లో చిత్రీకరిస్తున్నారు. అక్కడ అద్భుత సన్నివేశాలని షూట్ చేస్తున్నారు. సెప్టెంబర్ 25న దసరా స్పెషల్‌గా థియేటర్లలో ఈ సినిమా తాండవం చేస్తుందని మేకర్స్ తెలియజేశారు. ఈ సినిమా దేశవ్యాప్తంగా ప్రేక్షకులను ఆకట్టుకోనుంది. టీజర్ గూస్ బంప్స్ తెప్పించింది. సినిమాపై అంచనాలని భారీగా పెంచింది.

# అలీ క్లాప్‌తో లాంఛనంగా ప్రారంభమైన “చండీ దుర్గమా”

మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులతో పాటు నూతన నటీనటులను పరిచయం చేస్తూ హెచ్ బి జె క్రియేషన్స్, మదర్ అండ్ ఫాదర్ పిక్చర్స్ నిర్మిస్తున్న సినిమా చండీ దుర్గమా. ఈ సినిమాకు జయశ్రీ వెల్ది నిర్మాత. ఒలి సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. మైను ఖాన్ ఎండీ దర్శకత్వం



వహిస్తున్నారు. చండీ దుర్గమా సినిమా పూజా కార్యక్రమాలతో ఈ రోజు హైదరాబాద్ లో ఘనంగా ప్రారంభమైంది. ప్రముఖ కమెడియన్ అలీ ఈ ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ముహూర్తపు సన్నివేశానికి క్లాప్ ఇచ్చారు. కెమెరా స్విచ్ ఆన్ నటుడు చిట్టి చేయగా, ముహూర్తపు సన్నివేశానికి రఘు కారుమంచి దర్శకత్వం వహించారు.

ఈ సందర్భంగా.. ప్రముఖ కమెడియన్ అలీ మాట్లాడుతూ – చండీ దుర్గమా సినిమా ప్రారంభోత్సవానికి అతిథిగా రావడం సంతోషంగా ఉంది. అమ్మవారి కథతో వస్తున్న సినిమా కాబట్టి మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నా. ఫస్ట్ లుక్ పోస్టర్ ఆకట్టుకుంటోంది. సినిమా కూడా ప్రేక్షకుల ఆదరణ పొందాలి. ప్రొడ్యూసర్ జయశ్రీ గారికి, డైరెక్టర్ మైను ఖాన్ తో సహా టీమ్ అందరికీ మంచిపేరు తీసుకువస్తుందని ఆశిస్తున్నా. టీమ్ అందరికీ ఆల్ ది బెస్ట్. అన్నారు.

డైరెక్టర్ మైను ఖాన్. ఎండీ. మాట్లాడుతూ – ఈ రోజు మా చండీ దుర్గమా చిత్ర ప్రారంభోత్సవానికి ముఖ్య అతిథిగా వచ్చి క్లాప్ కొట్టిన అలీ గారికి థ్యాంక్స్ చెబుతున్నాం. రఘు కారుమంచి, చిట్టి కూడా మాకు సపోర్ట్ చేసేందుకు ఇక్కడికి రావడం సంతోషంగా ఉంది. ఇటీవల అమ్మవారి నేపథ్యంగా సినిమాలు రూపొందడం లేదు. సౌందర్య గారి అమ్మోరు, విజయశాంతి గారి చండీ సినిమా తర్వాత అమ్మవారి కథతో సినిమా రాలేదు. ఇప్పటి ట్రెండ్ కు అనుగుణంగా, ఈతరం ప్రేక్షకులకు నచ్చేలా డార్క్ థీమ్ లో సరికొత్త స్క్రీన్ ప్లే, కాన్సెప్ట్ తో చండీ దుర్గమా చిత్రాన్ని రూపొందిస్తున్నాం. ప్రస్తుతం థియేటర్స్ కు ప్రేక్షకులు రావడం లేదు. ఇలాంటి పరిస్థితుల్లో థియేటర్స్ కు ఆడియెన్స్ ను రప్పించేలా చండీ దుర్గమా సినిమా మేకింగ్ ను డిజైన్ చేస్తున్నాం. కో ప్రొడ్యూసర్ ఒలీ చెప్పిన ఒక పాయింట్ ఆధారంగా ఈ చిత్ర కథను నేను రాశాను. ఇటీవల కాలంలో ఇలాంటి కాన్సెప్ట్ రాలేదు. చండీ దుర్గమా సినిమా ఒక మాస్టర్ పీస్ అవ్వాలని కోరుకుంటున్నా అన్నారు.

నిర్మాత జయశ్రీ వెల్ది మాట్లాడుతూ – అమ్మవారి నేపథ్యంతో ఒక మంచి కథతో చండీ దుర్గమా సినిమాను నిర్మించే అవకాశం రావడం అదృష్టంగా భావిస్తున్నా. మన తెలుగు ఆడియెన్స్ అమ్మవారి నేపథ్యంగా వచ్చిన చిత్రాలను ఎంతో ఆదరించారు. మా సినిమాకు కూడా అలాంటి సక్సెస్ ఇస్తారని ఆశిస్తున్నాం. హై క్వాలిటీ మేకింగ్‌తో మంచి ప్యాడింగ్ ఆర్టిస్టులు, ప్రతిభ గల కొత్త నటీనటులతో చండీ దుర్గమా సినిమాను మీ ముందుకు తీసుకొస్తాం. అన్నారు.

# ‘బ్రోకోడ్’తో హీరోగా, నిర్మాతగా ప్రేక్షకుల ముందుకు రానున్న రవి మోహన్

కోలీవుడ్‌లో రవి మోహన్‌కు ఉండే క్రేజ్ అందరికీ తెలిసిందే. ఇన్నేళ్లు హీరోగా అందరినీ మెప్పించిన రవి మోహన్ ఇకపై నిర్మాతగానూ ప్రేక్షకుల ముందుకు రానున్నారు. తాజాగా ఆయన హీరోగా, నిర్మాతగా రానున్న ‘బ్రోకోడ్’ చిత్రానికి సంబంధించిన అప్డేట్ ప్రకటించారు. ‘డిక్కిలూనా’, ‘వడక్కుపట్టి రామసామి’ వంటి చిత్రాలతో ప్రసిద్ధి చెందిన కార్తీక్ యోగి దర్శకత్వంలో ఈ ‘బ్రోకోడ్’ రానుంది. నలుగురు ప్రముఖ మహిళా నటులతో పాటు ప్రముఖ నటుడు ఎస్.జె. సూర్య కూడా ఈ చిత్రంలో ఒక ముఖ్యమైన పాత్రను పోషించనున్నారు. పోర్ తోజిల్ చిత్రానికి సినిమాటోగ్రఫీ అందించిన కలైసెల్వన్ శివాజీ, యానిమల్, అర్జున్ రెడ్డి వంటి విజయాలను అందించిన హర్షవర్ధన్ ఈ ప్రాజెక్ట్ కోసం పని చేయనున్నారు. ఎడిటర్‌గా ప్రదీప్ ఇ. రాఘవ్, ఆర్ట్ డైరెక్టర్‌గా ఎ. రాజేష్



వ్యవహరించనున్నారు. స్లాప్ స్టిక్ కామెడీ అంశాలతో కూడిన వినోదాత్మక ఎంటర్‌టైనర్‌గా ఈ చిత్రాన్ని నటుడు రవి మోహన్ స్వయంగా రవి మోహన్ స్టూడియోస్ బ్యానర్‌లో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్ గురించి దర్శకుడు కార్తీక్ యోగి మాట్లాడుతూ.. ‘నేను రవి మోహన్‌కి కథ చెప్పినప్పుడు ఆయన చాలా హ్యాపీగా ఫీల్ అయ్యారు. ఆయన ఈ కథను పూర్తిగా ఆస్వాదించారు. కథ విన్న వెంటనే దానిని నిర్మించడానికి ముందుకు వచ్చారు. ఈ చిత్రంలో స్లాప్ స్టిక్ హాస్యం అధికంగా ఉంటుంది. ప్రేక్షకులకు ఒక ప్రత్యేకమైన సినిమాటిక్ ఎక్స్‌పీరియెన్స్ అందించేలా రూపొందిస్తున్నామ’ని అన్నారు.

Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY**,and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.No.132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252., and Published at H.No. 132, Markondeya Nagar, Choutuppal Municipality, YadadriBhuvanagiri District, Telangana State508252. **Editor: POLOJU SRINIVASA CHARY. RNI No:TGTEL/25/A0305**, Cell:9985389183. **Email Id:vaarthavedhikasurya.yadadri@gmail.com**